www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV

ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 189 | బుధవారం 6, మార్చి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00




రెండు రోజుల తెలంగాణ పర్యటన ముగించుకుని ఒడిస్సా కు బయలుదేరిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బేగంపేట విమానాశ్రయంలో వీడ్కోలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పలు విషయాలపై విజ్ఞప్తులు అందించారు.



# తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నిరంతర కృషి

- రాష్ట్రాలాభివృద్ధే దేశాభివృద్ధి
- బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకే గూటి పక్షులు
- తెలంగాణలో బీజేపీకి ఆదరణ
- ప్రపంచం గర్వించదగ్గ రీతిలో అయోధ్య రామ మందిరం
- తాను ఇప్పటి వరకు సొంత ఇల్లు కూడా నిర్మించుకోలేదు
- దక్షిణ భారత్‌కు గేట్‌వేలా తెలంగాణ ప్రధాని మోదీ

2లో



తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నిరంతరంగా కృషి చేస్తున్నదని ప్రధాని మోదీ అన్నారు. సోమవారం ఆదిలాబాద్‌లో రూ.56 వేల కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించామని, నేడు సంగారెడ్డి నుంచి మరో రూ.7 వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించామని చెప్పారు. రాష్ట్రాల అభివృద్ధే దేశ అభివృద్ధి అని నమ్ముతామని తెలిపారు.

# రేవంత్ నుంచి మహేందర్ రెడ్డి దాకా అందరూ సన్నాసులే



సీఎం రేవంత్ రెడ్డి నుంచి మొదలుపెడితే సిరిసిల్లలో ఉన్న మహేందర్ రెడ్డి వరకు అందరూ దగుల్బాజీలు, సన్నాసులు, చేతకాని వెధవలు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని ముస్తాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కరీంనగర్ పార్లమెంటరీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గంలో మంజూరైన రూ. 14 కోట్ల రోడ్డు రద్దు చేయడం కాదు.. నీకు దమ్ముంటే, చేతనైతే ప్రజల మనసు గెలుచుకోవాలి.

- రూ. 14 కోట్ల రోడ్డు రద్దు చేయడం కాదు..
- నీకు దమ్ముంటే, చేతనైతే ప్రజల మనసు గెలుచుకోవాలి
- బతుకమ్మ చీరల ఆర్డర్లు రద్దు చేశారు
- దగుల్బాజీ రాజకీయం చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు, నేతన్నలను ఆదుకున్నాం
- అయోధ్య పేరు మీద ఓట్లు దండుకోవాలని బీజేపీ చూస్తోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్

వివరాలు 2లో..

# బీఎస్పీతో గౌరవప్రదమైన పొత్తు ఉంటుంది : కేసీఆర్

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :



బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో భేటీ ముగిసిన అనంతరం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. బీఎస్పీతో గౌరవప్రదమైన పొత్తు ఉంటుందని కేసీఆర్ స్పష్టం చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. బీఎస్పీ హైకమాండ్‌తో మాట్లాడి అనుమతి తీసుకున్నారు. ఆ తర్వాత బీఆర్ఎస్, బీఎస్పీ కలిపి పని చేయాలని నిర్ణయించామన్నారు కేసీఆర్. సీట్ల సర్దుబాటు, పొత్తు విధివిధానాలతో పాటు మిగతా విషయాలన్ని రేపు, ఎల్లుండి ప్రకటిస్తాం. కొన్ని సీట్లలో వారు, మేం కొన్ని సీట్లలో పోటీ చేస్తాం. నాగర్‌కర్నూల్ నుంచి ప్రవీణ్ కుమార్ పోటీ చేస్తారా..? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. పెద్దపల్లి నుంచి పోటీ చేయొద్దా..? రాష్ట్ర అధ్యక్షుడు కదా.. వరంగల్ నుంచి కూడా పోటీ చేయొచ్చు. జనరల్ సీట్లలో కూడా పోటీ చేయొచ్చు అని కేసీఆర్ తెలిపారు.



## ఢిల్లీ వర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయిబాబకు ఊరట..

వార్త 2లో

# ఇదేనా రేవంత్‌రెడ్డి ప్రజా పాలన..

## ఎమ్మెల్సీ కవిత ఫైర్

వార్త 2లో



ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని తిప్పారం గ్రామానికి చెందిన హర్యల వెంకట్ బోధన్ హాస్టల్‌లో జరిగిన చిన్న సంఘటనలో మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.



## డీకే శివకుమార్‌పై మనీల్యాండరింగ్ కేసును కొట్టివేసిన సుప్రీంకోర్టు

వార్త 2లో

# అన్ని పత్రికలకు సముచిత స్థానం

## మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా ఆయా పత్రికల ప్రాధాన్యతల మేరకు అన్నీ పత్రికలకు సముచిత స్థానం కల్పిస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన పిదప ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ చిన్న మధ్య తరహా దిన, మాస పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, అక్షిత చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకు అవసరమైన శిక్షణ, గత కొంతకాలం గా చిన్న, మధ్య తరహా పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. ఆఫ్ గ్రేడ్ ప్రక్రియను తక్షణమే చేపట్టాలని, ఏడాదిన్నర కాలంగా ఆర్థిక శాఖలో బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, దిన పత్రిక లతో పాటు మ్యాగజైన్ లకు కూడా ప్రకటనలు జారీ చేసేలా తగు సూచ నలు ఇవ్వాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించారు. హైదరాబాద్ అక్రిడిటేశన్ కార్డులు కల్గిన చిన్న మధ్య తరహా పత్రికల ఎడిటర్లు, జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు, ఇళ్ళను కేటాయించేలా చొరవ చూపాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని చెప్పారు. టియూడబ్ల్యుజే రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీని సైతం కలిసి చిన్న మధ్య తరహా పత్రికల సమస్యలను దృష్టికి తేగా ఆయా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.





# ఆ విషయం.. సీఎం రేవంత్ రెడ్డినే అడగండి..

## బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

ప్రధాని నరేంద్ర మోదీని.. సీఎం రేవంత్ రెడ్డి పెద్దన్న అని ఎందుకన్నారో.. వెళ్లి ఆయన్నే అడగండి అంటూ బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని మోదీని.. సీఎం రేవంత్ రెడ్డి పెద్దన్న అన్నంత మాత్రాన కాంగ్రెస్, బీజేపీ ఒక్కటి అయినట్లా? అంటూ ప్రశ్నించారు. పెద్దన్న అని రేవంత్ రెడ్డి అనడంపై విపక్షాలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని... అది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన అంశమని చెప్పారు. తెలంగా ణలో ప్రధాని మోదీ సభలు సూపర్ సక్సెస్ అయ్యాయని కిషన్ రెడ్డి చెప్పారు. మ్యానిఫెస్టో కోసం రేపటి నుంచి సలహాలు స్వీకరిస్తామన్నారు.



## కాజీపేట రైల్వే స్టేషన్‌లో భారీ అగ్నిప్రమాదం

వార్త 2లో

# రేవంత్ రెడ్డితో మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే భేటీ

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :



బీఆర్ఎస్ ఎమ్మెల్యే సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల కోసం కలిసినట్లు తెలుస్తోంది. అయితే, ఇటీవల కాలంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వరుసగా సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అవుతుండటం క్షేత్రస్థాయి గులాబీ శ్రేణులను కలవరపాటుకు గురిచేస్తోంది. ఇప్పటికే భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తర్వాత బీఆర్ఎస్ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. స్వయంగా కేసీఆర్ నిర్వహించిన సమావేశాలకు కూడా గైర్హాజరు అవుతున్నారు. దీంతో బీఆర్ఎస్ అధిష్టానం అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలు సూచిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల వేళ ఒక్క ఎమ్మెల్యే చేజారినా ప్రజలకు రాంగ్ మెసేజ్ వెళుతుందని సూచిస్తున్నారు.

# ఢిల్లీ వర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయిబాబకు ఊరట..

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ యూనివర్సిటీ మాజీ (ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబ)కు ఊరట లభించింది. మావోయిస్టులతో లింకున్న కేసులో ఆయన్ను బాంబే హైకోర్టు నిర్దోషిగా తేల్చింది. ఈ కేసులో 54 ఏళ్ల సాయిబాబతో పాటు మరో అయిదుగుర్ని 2017లో సెషన్స్ కోర్టు దోషులుగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇవాళ బాంబే హైకోర్టు ఆ కేసులో తీర్పును వెలువరించింది. అంగవైకల్యం ఉన్న సాయిబాబను నిర్దోషిగా ప్రకటించింది. ఈ కేసులో దాఖలైన పిటీషన్‌ను అక్టోబర్ 14, 2022న సుప్రీంకోర్టు కొట్టిపారేసింది. ఈ కేసును హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీం ఆదేశించింది. ప్రస్తుతం ప్రొఫెసర్ సాయిబాబ.. నాగపూర్ సెంట్రల్ జైలులో ఉన్నారు. సాయిబాబకు మావోలతో లింకు ఉన్నట్లు 2017లో గడ్చిరోలిలోని సెషన్స్ కోర్టు దోషిగా తేల్చింది. దేశానికి వ్యతిరేకంగా ఆందోళన చేపడుతున్నట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి. గడ్చిరొలిలో ఉన్న మావోలకు కావాల్సిన విప్లవ సాహిత్యం సాయిబాబ వద్ద ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. సెషన్స్ కోర్టు పిటీషన్‌ను .. బాంబే హైకోర్టులో ఆయన ఛాలెంజ్ చేశారు. నిందితులపై ఎటువంటి ఆధారాలను చూపించలేకపోయారని, దాని వల్ల సాయిబాబను నిర్దోషిగా ప్రకటిస్తున్నట్లు జస్టిస్ వినయ్ జోషి, వాల్మీకి మెనిజెస్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది. యూఏపీఏ కింద నిందితుల్ని బుక్ చేయాలని చేసిన ప్రతిపాదనను కూడా కోర్టు కొట్టిపారేసింది. 50వేల పూచీకత్తుపై నిందితుల్ని రిలీజ్ చేయవచ్చు అని హైకోర్టు తెలిపింది. అయితే ఈ కేసులో సుప్రీంను రాష్ట్ర సర్కార్ ఆశ్రయించనున్నది.

# డీకే శివకుమార్‌పై మనీల్యాండరింగ్ కేసును కొట్టివేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్)పై ఉన్న మనీల్యాండరింగ్ కేసులో ఊరట దొరికింది. ఆ కేసులో ఆయనపై విచారణను నిలిపివేయాలని సుప్రీంకోర్టు తెలిపింది. 2018లో డీకేపై మనీల్యాండరింగ్ కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. మనీల్యాండరింగ్ కేసులో 2019లో డీకేను ఈడీ అరెస్టు చేసింది. ఆ తర్వాత నెల రోజులకు ఢిల్లీ హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరీ చేసింది. బీజేపీ రాజకీయ కక్ష్యకు పాల్పడుతోందని, న్యాయవ్యవస్థపై తనకు నమ్మకం ఉందని గతంలో శివకుమార్ పేర్కొన్నారు.

# కాజీపేట రైల్వే స్టేషన్‌లో భారీ అగ్నిప్రమాదం

**వరంగల్,అక్షిత ప్రతినిధి :**

కాజీపేట రైల్వే స్టేషన్‌లో మంగళవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. యార్డులో నిలిపి ఉంచిన కోచ్ నుంచి మంటలు చెలరేగాయి. రెండు బోగీలకు మంటలు వ్యాపిం చాయి. దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. అప్రమత్తమైన రైల్వే అధికారులు.. ఫైరింజన్లతో మంటలను అదుపు చేస్తున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదం కారణంగా పలు రైళ్లను నిలిపివేసినట్లు సమాచారం. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలుస్తోంది.

# ఇదేనా రేవంత్ రెడ్డి ప్రజా పాలన.. ఎమ్మెల్సీ కవిత ఫైర్

**కామారెడ్డి,అక్షిత ప్రతినిధి :**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని తిప్పారం గ్రామానికి చెందిన హర్యల వెంకట్ బోధన్ హాస్టల్‌లో జరిగిన చిన్న సంఘటనలో మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. హాస్టల్ వార్డెన్, వాచ్‌మెన్ లేకపోవడం వలన జరిగిన చిన్న సంఘటనలో ఒకరు చనిపోవడం ఎనిమిది మంది విద్యార్థులపై మర్డర్ కేసు నమోదైంది. మర్డర్ కేసు నమోదు కావడం వల్ల ఎనిమిది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని కవిత మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ ఘటన జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థత, పట్టింపులేని చర్యల వల్లనే ఈ సంఘటన జరిగింది అని కవిత ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్‌పై పడి ఏడ్చుడే తప్ప ఈ మూడు నెలల్లో ప్రజలకు చేసిందేమీ లేదు. తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థుల చావులు చూశామంటే, మళ్ళీ గత మూడు నెలల నుంచి చూస్తూనే ఉన్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇప్పటి వరకు విద్యా శాఖకు మంత్రి లేకపోవడం మన దురదృష్టం. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా రివ్యూ నిర్వహించి పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఇదేనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన అని కవిత నిలదీశారు. ఇప్పటికైనా గురుకుల పాఠశాలల్లో వాచ్‌మెన్ లేకపోతే ఒక పోలీస్ కానిస్టేబుల్‌ని నియమించాలని జిల్లా కలెక్టర్‌ను కోరామని కవిత తెలిపారు. మృతుని తల్లికి పెన్షన్, సోదరునికి ప్రభుత్వ ఉద్యోగం, రూ. 15 లక్షల నష్టపరిహారం, ఒక డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆర్ఎస్ఎస్ భావజాలాలు ఇప్పుడు గుర్తుకు వస్తున్నాయి. బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటే అన్న రేవంత్ రెడ్డి నిన్నటి సభలో మోదీ పెద్దన్న అనడంతో రేవంత్ రెడ్డి నిజస్వరూపం బయటపడిందన్నారు. బీజేపీ కాంగ్రెస్ ముమ్మాటికీ ఒక్కటే.. ప్రాంతీయ పార్టీలు ఉండొద్దనేది ఇరు పార్టీల లక్ష్యం అని ఆమె పేర్కొన్నారు.

# బహదూర్ పల్లి భూవివాదంలో ఇరువురి పై కేసు నమోదు..

**మేడ్చల్, అక్షత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పురపాలక పరిధిబహదూరపల్లి సర్వే నంబర్ 63 భూవివాదంపై ఇరువురిపై కేసు నమీదైనట్లు దుండిగల్ సిఐ శంకరయ్య తెలిపారు,ఫిబ్రవరి 5న జీడిమెట్ల ప్రాంతానికి చెందిన ప్రవీణ్ పటేల్ బహదూరపల్లి సర్వే నంబర్ 63 భూమిలోని 2080 గజాల స్థలాన్ని 2012 లో తుడుము రాములు దగ్గర కొనుగోలు చేసి రిజిస్రేషన్ చేసుకొని ఫ్రీకాస్ట్ పలకలు వేసుకొని అట్టి పలకలపై తమ పెరు రాసుకోగా బహదూరపల్లి కి చెందిన కౌన్సిలర్ ఏ సత్యనారాయణ,బండ నర్సమ్మ తదితరులు తమ పలకలపై పెరు తొలగించి వారిపేరు రాసుకున్నారన్న ఫిర్యాదుతో ఎఫ్ ఐ ఆర్ 147/2024 ఆధారంగా సెక్షన్ 447,427,506 ఐపిసి కింద కౌన్సిలర్ సత్యనారాయణకు,బండా నర్సమ్మ పై కేసు నమోదు చేశామన్నారు,సర్వే నంబర్ 62/1/ఏ,63 ఉన్న తమ ఆస్తులను రౌడీలు,ముంట సనత్ నగర్ కు చెందిన మహిళలతో జీడిమెట్ల చెందిన ప్రవీణ్ పటేల్,చేతన్ పటేల్,సైలెందర్ తదితరులు తమ ఆస్తులను ధ్వంసం చేసి ఆక్రమించేందు ప్రయత్నిస్తున్నడన్నకౌన్సిలర్ సత్యనారాయణ,షేక్ సర్దార్ తదితరులు ఈ నెల 3న ఫిర్యాదు చేయడంతో ఫిర్యాదు ఆధారంగా సెక్షన్ 447,427,506 ఐపిసి రెడ్ విత్ 34 ఆధారంగా ప్రవీణ్ పటేల్,చేతన్ పటేల్,సైకేందర్ పై కేసు నమోదు చేసినట్టు దుండిగల్ సిఐ సిహెచ్ శంకరయ్య తెలిపారు. 2023 లో రత్నమాల దగ్గర సర్వే నంబర్ 62/1/ఏ లో 2400,గజలు సర్వే నంబర్ 63 లో అక్కినబోయిన బాలమ్మ,పెంటయ్య దగ్గర 168 గాజాలు కొనుగోలు చేసి ఫ్రీ కాస్ట్ పలకలు ఏర్పాటు చేసుకోగా ప్రవీణ్ పటేల్ తదితరులు ధ్వంసం చేసి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని సత్యనారాయణ ఆరోపించారు.




# తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నిరంతర కృషి

**రాష్ట్రాలాభివృద్ధే దేశాభివృద్ధి**

**బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకే గూటి పక్షులు**

**తెలంగాణలో బీజేపీకి ఆదరణ**

**ప్రపంచం గర్వించదగ్గ రీతిలో అయోధ్య రామ మందిరం**

**తాను ఇప్పటి వరకు సొంత ఇల్లు కూడా నిర్మించుకోలేదు**

**దక్షిణ భారత్‌కు గేట్‌వేలా తెలంగాణ**

**ప్రధాని మోదీ**



**సంగారెడ్డి,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నిరంతరంగా కృషి చేస్తున్నదని ప్రధాని మోదీ అన్నారు. సోమవారం ఆదిలాబాద్‌లో రూ.56 వేల కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించామని, నేడు సంగారెడ్డి నుంచి మరో రూ.7 వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించామని చెప్పారు. రాష్ట్రాల అభివృద్ధే దేశ అభివృద్ధి అని నమ్ముతామని తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటేల్‌గూడలో రూ.9021 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని బేగంపేటలో సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇది దేశంలోనే మొదటదని వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా హైదరాబాద్, తెలంగాణకు గుర్తింపు వస్తుందని చెప్పారు. ఏవియేషన్ కేంద్రం.. స్టార్టప్‌లు, నైపుణ్య శిక్షణకు వేదికగా నిలుస్తుందన్నారు. గత పదేండ్లలో దేశంలో విమానాశ్రయాల సంఖ్య రెట్టింపయిందని చెప్పారు. పలు కొత్త రైలు మార్గాలు, విద్యుదీకరణ పనులు చేపట్టామని తెలిపారు. ఘట్‌కేసర్–లింగపల్లి ఎంఎంటీఎస్ రైలు సర్వీసు ఇప్పటికే ప్రారంభమైందని గుర్తుచేశారు. పెట్రోలియం ఉత్పత్తుల రవాణాకు పారాదీప్ నుంచి హైదరాబాద్‌కు పైప్‌లైన్ పనులు చేపట్టామన్నారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు వికసిత్ భారత్ నిర్మాణానికి కట్టుబడి ఉన్నారని ప్రధాని అన్నారు. వికసిత్ భారత్ కోసం మౌలిక సౌకర్యాల కల్పన ఆవశ్యకమని చెప్పారు. మౌలిక సౌకర్యాల కోసం బడ్జెట్‌లో రూ.11 లక్షల కోట్లు కేటాయించామని వెల్లడించారు. సంగారెడ్డి నుంచి మదీనగూడ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని తెలిపారు. దీనిద్వారా తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక మధ్య అనుసంధానత ఏర్పడుతు ందన్నారు. దక్షిణ భారత్‌కు గేట్‌వేలా తెలంగాణ నిలుస్తుందని చెప్పారు. మోదీ గ్యారెంటీ అంటే.. మోదీ ఏం చెబితే అది చేసి చూపిస్తామన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని చెప్పారు. విదేశాల్లో మనవాళ్లు చాలామంది ఉన్నారు. అందుకు తాను గర్విస్తున్నట్లు తెలిపారు. భారత్ ను ప్రపంచ దేశాల్లో సరికొత్త శిఖరాలకు చేర్చాలన్నారు. ప్రపంచానికి భారత్ ఒక ఆశాకిరణంగా ఉందన్నారు. దేశ అర్థిక అభివృద్ధిలో కొత్త అధ్యయనం లిఖించామన్నారు. తెలంగాణలో బీజేపీకి ఆదరణ పెరుగుతోం దన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం అర్టికల్ 370 అమలు చేసి చూపించామన్నారు. దీనిపై సినిమా కూడా తీశారన్నారు. ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్ లో ప్రజలు హాయిగా జీవిస్తున్నారని తెలిపారు. నాకైతే దేశమే ముఖ్యం.. కొందరు కుటుంబ వాదాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. కుటుంబ వాదం వల్ల దేశానికి తీరని నష్టమని, ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతుందన్నారు. కుటుంబ పాలనపై తాను విమర్శలు చేస్తే తనపై విమర్శలు ఎక్కుపెడుతున్నారన్నారు. నాకు అసలు కుటుంబమే లేదని విమర్శిస్తున్నారని తెలిపారు. కానీ దేశంలోని 140 కోట్ల మంది తన కుటుంబమేనని చెప్పారు. దేశంలో ఒక వర్గం నల్లధనంతో తమకు, తమ కుటుంబ సభ్యులకు మంచి విలాసవంతమైన ఇళ్లు కట్టించారని విమర్శించారు. కానీ మోదీ మాత్రం దేశంలోని నాలుగు కోట్ల కుటుంబాలకు ఇళ్లు కట్టించి ఇచ్చారని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. ప్రపంచం గర్వించదగ్గ రీతిలో అయోధ్య రామ మందిరాన్ని నిర్మించామన్నారు. ఇండి కూటమికి ఇది అర్థం కావడంలేదని చురకలంటించారు. ఈ వేదికపై నుంచి మాట ఇస్తున్నా.. రాసిపెట్టుకోండి.. తెలంగాణను అభివృద్ధి చేస్తా.. మిమ్మల్ని తలదించుకోనివ్వనని పేర్కొన్నారు. మీ ప్రేమను నేను ఎప్పటికీ మరువలేనని.. ఇచ్చిన ప్రతి మాటను బీజేపీ సర్కార్ నిలబెట్టుకుంటుందని తెలిపారు. ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక దేశంగా మనం నిలుస్తున్నామన్నారు. తెలంగాణ అభివృద్ధికోసం వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టులు తీసుకొచ్చామన్నారు. తాను ఇప్పటి వరకు సొంత ఇల్లు కూడా నిర్మించుకోలేదని తెలిపారు. తనకు ఇచ్చిన బహుమతులను వేలం వేసి ప్రజలకు సేవలందించడం కోసం వినియోగిస్తున్నానన్నారు. తమ ప్రభుత్వం అందించిన పథకాల్లో ఎక్కువ శాతం లబ్ధి పొందింది మహిళలేనని పేర్కొన్నారు. మాదిగ సామాజిక వర్గ అభ్యుదయం కోసం పాటుపడుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకే గూటి పక్షులు అంటూ ఆరోపించారు ప్రధాని మోదీ. రెండు పార్టీలు పరస్పరం విమర్శించుకుంటున్నా యంటూ కీలక వ్యాక్యలు చేశారు.

# రేవంత్ నుంచి మహేందర్ రెడ్డి దాకా అందరూ సన్నాసులే

**రూ. 14 కోట్ల రోడ్డు రద్దు చేయడం కాదు..**

**నీకు దమ్ముంటే, చేతనైతే ప్రజల మనసు గెలుచుకోవాలి**

**బతుకమ్మ చీరల ఆర్డర్లు రద్దు చేశారు**

**దగుల్బాజీ రాజకీయం చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం**

**బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు, నేతన్నలను ఆదుకున్నాం**

**అయోధ్య పేరు మీద ఓట్లు దండుకోవాలని బీజేపీ చూస్తోంది**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్**




**కరీంనగర్,అక్షిత ప్రతినిధి :**

సీఎం రేవంత్ రెడ్డి నుంచి మొదలుపెడితే సిరిసిల్లలో ఉన్న మహేందర్ రెడ్డి వరకు అందరూ దగుల్బాజీలు, సన్నాసులు, చేతకాని వెధవలు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని ముస్తాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కరీంనగర్ పార్లమెంటరీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గంలో మంజూరైన రూ. 14 కోట్ల రోడ్డు రద్దు చేయడం కాదు.. నీకు దమ్ముంటే, చేతనైతే ప్రజల మనసు గెలుచుకోవాలి. దుబ్బాక నుంచి ముస్తాబాద్ వరకు తాను రెండు లేన్ల రోడ్డు మంజూరు చేశాను. నీకు చేతనైతే ఆ రోడ్డును నాలుగు లేన్ల రోడ్డుగా మార్చి ప్రజల మనసును గెలుచుకోవాలి. తన మీద కోపంతో సిరిసిల్ల నేతన్నల కొంప పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు రద్దు చేశారు. కేసీఆర్ మీద కోపంతో చిల్లర రాజకీయం కోసం కాళేశ్వరం వేస్ట్ అంటున్నారు. రైతులకు నీళ్లు ఇవ్వొద్దు.. కేసీఆర్‌ను బద్నాం చేయాలనే ఉద్దేశంతో దివాళా, దగుల్బాజీ రాజకీయం చేస్తోంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. కేసులకు, జైళ్లకు భయపడేది లేదు.. ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ గుండెల్లో రైళ్లు పరుగెత్తించాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని పనులను రద్దు చేస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు, నేతన్నలను ఆదుకున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయలేదు.. రైతుబంధు వేయలేదు. ఎల్ఆర్ఎస్‌పై రేపు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేయాలి. బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాలపై కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోంది. డిసెంబర్ 9న అన్ని హామీలు నెరవేరుస్తామని రేవంత్ మాట తప్పారు. బీఆర్ఎస్ కేవలం 4 లక్షల ఓట్ల తేడాతోనే ఓడిపోయింది. కరీంనగర్‌కు బండి సంజయ్ చేసిందేమీ లేదు. మతం పేరుతో ఓట్లు అడగడం తప్ప సంజయ్ చేసిందేమీ లేదు. అయోధ్య పేరు మీద ఓట్లు దండుకోవాలని బీజేపీ చూస్తోంది. ఈ నెల 12వ తేదీన కరీంనగర్‌లో కదన భేరి బహిరంగ సభ నిర్వహిస్తాం అని కేటీఆర్ తెలిపారు.

# లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

**అక్షిత న్యూస్ రాయపర్తి**

మండలంలోని తీర్మాలయపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో స్వామి వారికి స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మంగళవారం నాడు ప్రత్యక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని పాలకుర్తి నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు, తీర్మాలయపల్లి గ్రామంపై ప్రత్యేక దృష్టి గ్రామ అభివృద్ధి కి సహకరిస్తానని తెలిపారు ఇంతకుముందు ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హామ్యా నాయక్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి,ల ఇల్లంద వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జినుగు రత్నాకర్ రెడ్డి గుడి రామచంద్రారెడ్డి గజవెల్లి రామసేకర్ జినుగు సోమిరెడ్డి రాయపర్తి మండల బీసీ సెల్ అధ్యక్షులు మచ్చ కుమారస్వామి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పాశం నరోత్తం రెడ్డి గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు విషపాక ఎల్లయ్య రాయపర్తి మండల కార్యదర్శి వర్షపాక రాజు కొంక శ్రీనివాస్ మండల మధుకర్ గౌడ సంఘం అధ్యక్షులు బొమ్మెర శంకరయ్య అన్నెపుసోమయ్య మొరుపోజు వెంకటేశ్వర్లుఆలేటిమల్లారెడ్డి సుధా గాని గోపాల్ పారుపల్లి మధుసూదన్ రెడ్డి వర్షపాక మధు కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు బండి రమేష్ మహంకాళి నరసింహ రాములు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు.



# పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం సాధిస్తేనే విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది



**చేర్యాల,మార్చి 5 అక్షిత ప్రతినిధి:**

జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు చేర్యాల మండలంలోని ముత్యాల హై స్కూల్, మోడల్ స్కూల్ మరియు ఆకునూరు అర్జున్ పట్ల వీరన్న పేట కమలాయపల్లి చుంచనకోట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం మండల ఎంపీపీ ఉల్లం పల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సహకారంతో అందించిన ఎగ్జామ్ కిట్లను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల కోసం ఉచితంగా తన సొంత ఖర్చులు భరించుకొని ఎగ్జామ్స్ కిట్స్ అందిస్తున్నారని, పరీక్షలు రాసే విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత శాతం సాధిస్తేనే బంగారు భవిష్యత్తుకు పునాది అని అన్నారు. కావున పరీక్షల్లో మీరు మంచి మార్కులతో ఉత్తీర్ణత శాతం సాధించి మండలానికి మంచి పేరు తేవాలని కోరారు .ఈ సందర్భంగా విద్యార్థులకు ఎమ్మెల్యే చేస్తున్న సేవలకి ఎంపిపి మరియు మండల పార్టీ అధ్యక్షులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అనంతల మల్లేశం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోతి దాసు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతికి మళ్ళీ దరఖాస్తుల స్వీకరణ..తిరునగరు భార్గవ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

గృహజ్యోతి రాని వారికి తిరిగి ఆన్లైన్ కు మిర్యాలగూడ మున్సిపాలిటీలో 12 బృందాలు విద్యుత్ వినియోగదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తెలిపారు. ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏ కారణం వల్ల లబ్ధి చేకూరకుంటే పట్టణ ప్రాంత వాసులు మున్సిపాలిటీలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారన్నారు. దరఖాస్తు దారులు వచ్చి ఆన్ లైన్ చేసుకుందామనుకుంటే పోర్టల్ లాగిన్ కాకపోవడంతో దరఖాస్తులు తీసుకుంటున్నారన్నారు. కంప్యూటర్ రసీదు మాత్రం ఇవ్వడం లేదని పోర్టల్ లాగిన్ అయిన తర్వాత ఇస్తారని తెలిపారు. 1, 2, 3, %ఎ%4 వార్డులు సిఓ సరిత, 33,34,35,45 వార్డులు సిఓ ఎం. శ్రీనివాస్, 5,15,16,17 సిఓ ఎం. భవాని, 18,19, 36,37 వార్డులు ఎస్. సైదులు, 20,46, 47 సంధ్యారాణి సీనియర్ అసిస్టెంట్, 6,7,21, 22 రానా ప్రతాప్ సిఓ, 8,9, 10,11 సిలర్ జానీ మెప్మా, 12,13,14,31, 32 వెంకటేశ్వర్లు సిఓ, 29, 30, 38, 48 ఎన్. సుబ్రహ్మణ్యం, 26, 27, 28, 40 ఎండి.ఏజాస్, 23, 24, 25, 39 వార్డులు జివెంకటేశ్వర్లు సిఓ దరఖాస్తూలు స్వీకరిస్తారని తెలిపారు.



# సేవాతత్పరుడు "నాగార్జునసాగర్ ముద్దుబిడ్డ" బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్-బుసిరెడ్డి పాండురంగారెడ్డి

**అక్షిత, తిరుమలగిరి (సాగర్)**

నేనున్నానంటూ భరోసా కల్పించడం... మనోధైర్యం.. అండగా వుంటా... ..అన్ని విధాలా ఆదుకుంటా అని అంత్యక్రియలు అనంతరం భోజనాలు పంపిస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం,శ్రీరాంపురం గ్రామంలోని గౌడ్ కులస్తులు అయినటువంటి లివేముల అంజయ్య వయస్సు 60 సంవత్సరాలు స్వర్గస్తులు అయ్యినారని మాకు శ్రీరాంపురం యూత్ తెలియజేయగానే ఆ కుటుంబానికి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ వారు అంత్యక్రియలు అనంతరం భోజనాలు పంపించడం జరిగింది.ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపునిచ్చారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించవల సినదిగా కోరడమైనది.బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమైనది...దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న మనిషిని పూర్తిగా సంతృప్తి పరచేది ఒక్క అన్నదానం



మాత్రమే.భగవంతుడు ఇచ్చిన సంపదలో మనిషి బ్రతికివున్నన్ని రోజులు "అహంబ్రహ్మాస్మి" భావనతో నాలో దైవత్వాన్ని అలవరుచుకొని దానధర్మాలు చేస్తున్నాను అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు.నలుగురిని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...





# ఖాజీపేట రైల్వే స్టేషన్ లో బోగీలకు అంటుకున్న మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది



**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ జిల్లా కాజీపేట రైల్వే స్టేషన్లో అగ్నిప్రమాదం. ఆగిఉన్న గూడ్స్ రైల్ బోగీ నుంచి భారీగా పొగలు.భయాందోళనకు గురైన ప్రయాణికులు, మంటలు చెలరేగడంతో ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజన్లు మంటలు.

# మతి స్థిమితం లేని అమ్మాయిని మానసిక ఆశ్రమానికి అప్పగింత



**వరంగల్, అక్షిత బ్యూరో:**

మతిస్థిమితం లేని అనాధ అమ్మాయిని సఖి కేంద్రం సహకారముతో మహిళా మానసిక వికలాంగుల ఆశ్రమానికి తరలిచారు. వరంగల్ నగరంలోని చౌరస్తా వద్ద మతిస్థిమితం లేని అమ్మాయి గత నాలుగు రోజుల నుండి అటు ఇటు తిరుగుతూ ఉన్న స్థితిలో రెండు రోజులకు ముందే సఖి వాళ్లకు సమాచారం అందించారు. అయినప్పటికీ ఆ అమ్మాయిని చేరదీయలేదు, ఉమెన్స్ కమిషన్ కు ఫోన్ చేసి విషయం తెలుపగా, వెంటనే స్పందించిన సఖి కేంద్రం నిర్వాహకులు వరంగల్ చౌరస్తా కు అమ్మాయి ఉన్నచోటికి పంపించారు, ఆ అమ్మాయికి టీ తాపించాము, ఎంత చెప్పినా అమ్మాయి వాహనంలోకి ఎక్కడానికి ఒప్పుకోలేదు, అల్లరి చేస్తున్నప్పటికీ పోలీసుల సహకారం తీసుకొని వాహనంలో ఎక్కించి, మహిళా మానసిక వికలాంగుల ఆశ్రమానికి తరలించారు. ఈ కార్యక్రమంలో సఖి,పోలీస్ సిబ్బందిసీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి విజయకుమార్ పాల్గొన్నారు.

# భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని నిదానపల్లి గ్రామం లో మల్లన్న గుట్టపై వెలసి ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి (చిన్న శ్రీశైలం) బ్రహ్మోత్సవాలు భాగంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నివాసంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక మంగళవారం విడుదల చేశారు. మహాశివరాత్రి పురస్కరించుకొని స్వామివారు నిదాన పల్లి నుండి మల్లన్న గుట్ట పైకి బయలుదేరుతారని, మరుసటి రోజు అనగా శనివారం రోజున రాత్రి 11 గంటలకు స్వామివారి కళ్యాణం జరుగుతుందని, ఆదివారం రాత్రి అనగా తెల్లవారితే సోమవారం రోజున 6 గంటల 30 నిమిషాలకు అగ్ని గుండాలు జరుగుతాయని,మల్లన్న గుట్ట ఉత్సవ కమిటీ చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఏ నాగిరెడ్డిని,బేతోజు సత్యనారాయణ శాస్త్రి సిద్ధాంతి,ప్రతి సంవత్సరం శివరాత్రి పురస్కరించుకొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శశిదర్ దీక్షితులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ ముందడి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి, నాయకులు పున్న జగన్ , పూస బాలకృష్ణ, గంగుల కృష్ణారెడ్డి,కొండ సంతోష్ కుమార్ గౌడ్, కొండ శీను గౌడ్, కట్టకూరి ప్రసాద్ గౌడ్, కడారి రాజశేఖర్, రాచకొండ యాదగిరి, కొండ శ్రీనివాస్ గౌడ్, కొండ నరేందర్ గౌడ్, గోగు రమేష్, కొండ కాటంరాజు, కొండ రాఘవేంద్ర, కొండ మహేష్ ,పబ్బతి చింటూ, బొడ్డుపల్లి మహేష్, కడారి వినయ్, బోవనగిరి నరేష్ , సుర్వి రమేష్, కొండ సాయినాథ్, లొడంగి శశాంక్,తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యంతో చదివితే సర్కారు కొలువులు మీ సొంతం ...వరంగల్ సిపి




**వరంగల్, అక్షిత బ్యూరో:**

నిరుద్యోగ యువత లక్ష్యంతో చదివితే సర్కారు కొలువులు సులువుగా సాధించగలరని తెలిపారు. జ్యోతి రావు పూలె గురుకుల టీచర్ ఉద్యోగానికి ఎంపికైన పోలీస్ పరిపాలన సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం జూనియర్ అసిస్టెంట్ ప్రస్తుతం వెస్ట్ జోన్ డీసీపీ క్యాంప్ క్లర్క్ గా విధులు నిర్వహిస్తున్న బి సునీల్ కుమార్ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గురుకుల టీచర్ ఉద్యోగ నియామకాల్లో పూలె గురుకుల టీచర్ ఉద్యోగానికి ఎంపికైన నిన్నటి రోజున అధికారుల నుండి ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందుకున్న జూనియర్ అసిస్టెంట్ సునీల్ కుమార్ ను మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందనలు తెలియజేసి మొక్క ను అందజేశారు. ఈ సందర్భంగా తనకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వస్తూనే ప్రభుత్వ శాఖలోని మరో ఉన్నత ఉద్యోగాన్ని సాధించినందుకు పోలీస్ కమిషనర్ సునీల్ కుమార్ ను అభినందించారు.

# ఎంఎంటీఎస్ రైలును వర్చువల్ గా జెండా ఊపి ప్రారంభించిన నరేంద్ర మోడీ

## నగర ప్రజలు ఐటీ ఉద్యోగులు హర్షం



**అక్షితన్యూస్ ఘట్కేసర్ మంగళవారం5**

నగర ప్రజలు శతాబ్దాల నుండి ఎప్పుడెప్పుడాఅని ఎదురుచూస్తున్న ఘట్కేసర్ టు లింగంపల్లి ఎంఎంటీఎస్ సేవలు మంగళవారం హైదరాబాదులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్గా జెండా ఊపి ప్రారంభించారు ఈ సేవలు బుధవారం నుండి అందుబాటులోకి వస్తాయని రైల్వే అధికారులు తెలిపారు ఉ.7.20 గంటలకు ఘట్కేసర్ నుంచి లింగంపల్లి, తిరిగి సా. 5.45 గంటలకు లింగంపల్లి నుంచి ఘట్కేసరకు ఎంఎంటీఎస్ సేవలు పరుగులు పెట్టనుంది చర్లపల్లి, నేరెడ్మెట్, అమ్ముగూడ, భూదేవీనగర్, సుచిత్ర, ఫిరోజ్గూడ, భరత్ నగర్ బోరబండ, హైటెక్ సిటీ, హఫీజ్పేట్, చందానగర్ స్టేషన్లలో ఈ రైళ్లు ఆగుతాయి ఎంఎంటీఎస్ సేవలు ప్రారంభం కావడంతో ఐటీ ఉద్యోగులు నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు మంగళవారం ఘట్కేసర్ రైల్వే స్టేషన్లో ఎంఎంటీఎస్ సేవలు ప్రారంభానికి మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరయ్యారు ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ ఈఎంఎంటిఎస్ సేవలు ఘట్కేసర్ నుండి లింగంపల్లి వరకు సేవలు ప్రారంభంకావడం సంతోషంగా ఉందని నరేంద్ర మోడికి రైల్వే అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు నేను ఎంపీగా ఉన్నప్పటి నుంచి ఘట్కేసర్ నుండి లింగంపల్లి వరకు ఎంఎంటీఎస్ రైలు కావాలని అడగడం జరిగిందని ప్రజలు ఐదు రూపాయలతో హ్యాపీగా ప్రయాణించవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి రైల్వే అధికారి భర్తీష్ కుమార్ ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ పావని జంగయ్య యాదవ్ బిజెపి శ్రేణులు కార్యకర్తలు రైల్వే పోలీసులు ఘట్కేసర్ మున్సిపల్ కౌన్సిలర్స్ ఘట్కేసర్ ప్రజలు పాల్గొన్నారు.

# గుంతలమయమై ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్డును మరమత్తు చేయాలి

## సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



రామన్నపేట-పల్లెపహడ్ రూట్ గుంతలమయమైన రోడ్లతో ప్రయాణాలు నరకకూపాలుగా మారుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు.దుబ్బాక గ్రామం శివారులో ద్వంసమై ప్రమాదాలకు కారణమవుతున్న బిటి రోడ్డును సిపియం గ్రామ శాఖ ఆద్వర్యంలో పరిశీలించి నిరసనవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కురిసిన అకాలవర్షాల మూలంగా ద్వంసమయి గుంతలమయంగా మారి రోడ్లు ప్రమాదాలకు కారణమవుతున్నాయన్నారు. రామన్నపేట నుండి పల్లెపహడ్ రోడ్డు అస్థవ్యస్థంగా మారిందన్నారు. నిత్యం మండల కేంద్రానికి వేలాది మంది ప్రయణించే రోడ్డుపై ఆర్ అండ్ బి అధికారులు కనీసం తట్టెడు మట్టి పోయకపోవడం సరికాదన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఎన్ని సార్లు విన్నవించినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. వెంటనే దుబ్బాక శివారులో ద్వంసమైన రోడ్డును మరమత్తు చేయకపోతే సిపియం ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం శాఖ కార్యదర్శి గుండాల భిక్షం,నాయకులు గట్టు నర్సింహ్మ,భూడిధ భిక్షం,గంటేపాక శివ కుమార్,గట్టు సుందర్,వేముల మల్లేషం,తెల్కలపల్లి యాదగిరి,గుండాల అనీల్,కంబాలపల్లి పాల్గొన్నారు.

# మరోసారి మోడీ ప్రధాన మంత్రి అయితే గుడులు జైళ్ళు తప్ప మరే అబివృద్ధి శూన్యం

**-జిల్లాలో ఇండియా కూటమిని బలోపేతం చేయాలి**

**-ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణా కోర్ కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమలరావు**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మరోసారి మోడీ ప్రధాన మంత్రి అయితే గుడులు జైళ్ళు తప్ప అబివృద్ధి శూన్యమని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణా కోర్ కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమలరావు అన్నారు.మంగళవారం ఖమ్మం జిల్లా ఆప్ కార్యాలయం లో ఆఫ్ జిల్లా అధ్యక్షుడు స్వర్ణ సుబ్బారావు అద్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమిని బలోపేతం చేసి పాసిస్టు బిజేపి ని ఓడించాలని ఆమ్ఆద్మీపార్టీ తెలంగాణా కోర్ కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు పిలుపునిచ్చారు.మోడీ పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు క్షీణించాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కార్పోరేట్ శక్తులకు దేశాన్ని దోచి పెడుతూ మతం పేరుతో ప్రజల్ని మభ్యపెడుతూ పరిపాలన అధోగతి కి తీసుకెళుతున్నాడని విమర్శించారు.ప్రతిపక్ష నాయకులు పై ఈడి సిబిఐ లను ఉసిగొల్పి మోదీ బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నాడని ఆయన దుయ్యబట్టారు.అవినీతికి వ్యతిరేకంగా పుట్టిన ఆఫ్ పార్టీని బద్నాం చేసేందుకు బిజేపి కుట్రలు చేస్తుందని,ఆఫ్ అద్యక్షులు అరవింద్ కేజ్రీవాల్ ను ఎన్నికల ముందు అరెస్టు కు కేంద్రం కుట్రలు చేస్తుందని ఆయన విమర్శించారు.రైతులు తమ పంటలకు చట్టబద్దమైన గిట్టుబాటు ధర కోరుతున్నందున కేంద్ర ప్రభుత్వం వారిపై నిర్బంధం కు బదులు చర్చలు జరిపి రైతుల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని ఆయన కోరారు.అనంతరం ఆఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పుల్లయ్య కొన్ని తీర్మానాలు ప్రవేశపెట్టారు.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి లో బాగస్వామ్య పార్టీలైన ఆమ్ ఆద్మీ పార్టీ సిపిఐ సిపిఎం కాంగ్రెస్ లతో సమన్వయం ఏర్పరచాలి ఇండియా కూటమి సమన్వయ కమిటీ కొరకు కాంగ్రెస్ చొరవచూపాలని ఆయన కోరారు.

# నేలకొండపల్లి బౌద్ధ స్థూపం ప్రపంచ దృష్టికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలి- మంత్రి పొంగులేటీ శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

బౌద్ధ స్థూపం ప్రపంచ దృష్టికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవిన్యూ హౌజింగ్ సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి నేలకొండపల్లి లోని బౌద్ధ స్థూపాన్ని, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తో కలిసి సందర్శించారు. బౌద్ధ స్థూపాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలన్నారు.8 ఎకరాల్లో ఉన్న ప్రాంతంలో ఎక్కడ ఏ విధమైన పనులు చేయాలో కార్యాచరణ చేయాలన్నారు. స్థూపం ప్రాంతంలోని జంగిల్ తొలగించి శుభ్రం చేయాలన్నారు.స్థూపం మార్గం చూపిస్తూ మంచి డిజైన్ తో బోర్డులు అన్ని దిక్కులలో ప్రదర్శించాలన్నారు.గార్డెనింగ్ చేపట్టి దాని నిర్వహణ విషయమై చర్యలు తీసుకోవాలని అన్నారు. చెరువు అభివృద్ధి కి చర్యలు చేపట్టాలన్నారు. కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న విడిది కేంద్ర పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. స్థూపం పరిసరాల్లో ఎక్స్ప్లోజన్ పనులు చేపట్టి చారిత్రక ఆనవాళ్లు ప్రజలకు తెలియజెప్పాలన్నారు.స్థూపం అభివృద్ధి కి సేకరించిన 4 ఎకరాల భూమి విషయమై రికార్డుల పరిశీలన చేసి తగుచర్యలు చేపట్టాలన్నారు. నగరంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలలో బౌద్ధ స్థూపం ప్రాశస్త్యం ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ ఏడి నర్సింగ్ నాయక్ జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మర్యాదపూర్వకంగా కలిసిన జనగామ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బీరప్ప....

**జనగామ ,అక్షిత ప్రతినిధి:**



భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా ఎంపికైన మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, డోర్నకల్ ప్రబారి బేజాడి బీరప్ప... జనగామ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్.., కేంద్రంలో మరోసారి మోడీ సర్కార్ ఏర్పడాలంటే భువనగిరి ఖిల్లా పై కాషాయపు జెండా ఎగరాలి..., పుణ్యభూమి భారతదేశానికి మోడీ గారి నాయకత్వం ఎంతో అవసరం...జనగామ నియోజకవర్గంలో మోడీ గారి నాయకత్వాన్ని బలపరుస్తూ, అత్యధిక ఓట్లు సాధించడానికి కృషి చేయాలని అభ్యర్థి కోరడం జరిగింది... ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాములు, శ్రీనివాస్, పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# సోషల్ మీడియాపై అణచివేత




సోషల్ మీడియా మన దైనందిన జీవితంలో అంతర్భాగమైంది. ఒకప్పుడు ఫోటోల షేరింగ్, చాటింగ్ వరకే పరిమితమైన సోషల్ మీడియా- ప్రస్తుతం రోజువారీ రాజకీయ పరిణామాలు సహా అన్నిరకాల విశేషాలకు వేదికగా వుంది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు తమ ప్రచారానికి దీనిని మలుచుకుంటున్నాయి. అంతేకాదు%ా% ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టే ఉద్యమాలు, నిరసనలకు కూడా ఇది వేదికయ్యింది. దేశంలోని అత్యధిక విజువల్ మీడియాను బ్లాక్ మెయిల్ చేసి బెదిరిస్తున్న మోడీ సర్కార్ కన్ను ఇప్పుడు సోషల్ మీడియాపై పడింది. 'సోషల్ మీడియా అనేది అంతిమ సమీకరణం. దీనిలో నిమగం కావాలనుకునేవారికి ఇది గొంతుక అవుతుంది' అంటారు అమి జో మార్టిన్. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతుల పోరాటానికి, ఇప్పుడు పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా దేశంలో చెలరేగిన నిరసనలకు ఎంతగానో తోడ్పడింది. బిజెపి ప్రభుత్వం రెండు సమ్మెలను నిరంకుశంగా అణిచివేసేందుకు యత్నించినప్పుడు సోషల్ మీడియా వేదికగా నిరసనాగ్రహాలు వెల్లువె త్తాయి. దీంతో ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చింది.

ట్యునీషియా వంటి దేశాల్లో ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజా వెల్లువ రావడంలో సోషల్ మీడియా కీలక భూమిక వహించింది. నియంతలను అధికారం నుండి తరిమికొట్టడానికి ప్రజల చేతిలో వజ్రాయుధంగా మారింది. గ్రీస్, స్పెయిన్, ఇజ్రాయిల్‌లో కార్మికుల నిరసనలు, గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న విధ్వంసకాండ వంటి పలు అంశాలను కార్పొరేట్ మీడియా కప్పిపుచ్చడానికి ప్రయత్నిస్తే, సోషల్ మీడియా ఆ గుట్టును రట్టు చేసింది. ముఖ్యంగా భారతదేశంలో పాలకులు తమ ఎజెండాకు అనుగుణంగా నకిలీ వార్తలు, వక్రీకరించిన వాస్తవాలు, తప్పుడు ప్రచారాలను వ్యాప్తిచేయడం ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించేందుకు కమ్యూనికేషన్ వ్యవస్థను ఉపయోగిస్తున్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని నినదిస్తున్న రైతు సంఘాల ఆందోళనను అణిచివేయడంలో భాగంగా ప్రభుత్వం సోషల్ మీడియాపై ఉక్కుపాదం మోపుతోంది. రైతు నాయకులు, రైతు సంఘాలు, జర్నలిస్టులు, మీడియా సంస్థలు తమ సోషల్ మీడియా ఖాతాలను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం నోటీసులు పంపడమే ఇందుకు ఉదాహరణ. ఒక్క 'ఎక్స్' (ట్విటర్)కే కేంద్ర ఐటీ-ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వ శాఖ నుంచి ఇప్పటివరకు 177 నోటీసులు అందాయి. ట్వీట్లను ఉపసంహరించుకోవాలని, ఖాతాలను మూసివేయాలని లేని పక్షంలో చర్యలు తప్పవని బెదిరించింది. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి ఇతర సామాజిక మాధ్యమాలకు కూడా రైతు నిరసన పోస్ట్‌లు, వీడియోలు, చిత్రాలను ఉపసంహరించుకోవాలని కేంద్రం నుండి ఇటీవల నోటీసులు వెళ్లాయి. మరీ దారుణమైన విషయమేమిటంటే, 2020-21 రైతుల నిరసనపై రూపొందించిన 'కిసాన్ సత్యాగ్రహ' డాక్యుమెంటరీ బెంగుళూరు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మార్చి 1న ప్రదర్శించాల్సి వుండగా, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆ ప్రదర్శనను అడ్డుకుంది. 'నేను వజ్రాల ధరకు గాజును కొనుగోలు చేయను. మానవత్వంపై దేశభక్తి గెలవడానికి నేను ఎన్నటికీ అనుమతించను' అన్న ఠాగూర్ మాటలను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం ఎంతైనా సముచితం. గతంలోనూ నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్‌పై తీసిన 'భారతీయ తార్కికుడు' అనే డాక్యుమెంటరీనీ ఇలాగే అడ్డుకున్నారు. చివరికి గూగుల్ ఏఐ సాధనం 'జెమిని'పై కూడా కేంద్రం జోక్యం చేసుకుంది. 'మోడీ ఫాసిస్టు కాదా?' అని అడిగితే, 'ఆయన విధానాలు ఫాసిస్టు తరహాలోనే ఉన్నాయని' జెమిని సమాధానమివ్వడం ప్రభుత్వానికి ఆగ్రహం తెప్పించింది. రాష్ట్రానికి ప్రత్యేక హొదా ఉపసంహరణ సమయంలో, జమ్మూ-కశ్మీర్ విభజన విషయంలో, మణిపూర్ విషాదంలో- నెలల తరబడి ఇంటర్నెట్‌ను నిషేధించారు. రైతుల సమ్మె దృష్ట్యా ఎటువంటి కారణం లేకుండా హర్యానా, యుపి, రాజస్థాన్‌లలో ప్రభుత్వం ఇంటర్నెట్‌ను బంద్ చేసింది. 2012 నుండి 2023 మధ్యకాలం వరకు దేశంలోని వివిధ ప్రాంతాల్లో 741 సార్లు ఇంటర్నెట్ నిషేధించబడింది. ఒక్క ఇంటర్నెట్ బ్యాన్ వల్ల దేశానికి జరిగిన ఆర్థిక నష్టం దాదాపు రూ.5వేల కోట్లు. మోడీ పాలనలో భావప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ఎలా కుంచించుకుపోతున్నాయో చెప్పడానికి ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే.

## వడ్డీరేట్ల పెంపుతో టర్మ్ డిపాజిట్ల వైపు మొగ్గు

ఢిల్లీ:

బ్యాంకుల్లో వడ్డీ రేట్లు పెరిగిన నేపథ్యంలో ఖాతాదారులు టర్మ్ సేవింగ్స్ ప్లాన్ల వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. మొత్తం బ్యాంకు డిపాజిట్లలో వీటి వాటా 2023 మార్చిలో ఉన్న 57.2 శాతం నుంచి 2023 డిసెంబర్ నాటికి 60.3 శాతానికి పెరిగిందని ఆర్‌బీఐ తాజా వివరాలు వెల్లడిస్తున్నాయి. 2023 ఏప్రిల్- డిసెంబర్ మధ్య పెరిగిన డిపాజిట్లలో టర్మ్ డిపాజిట్ల వాటానే 97.6




శాతంగా ఉంది. అదే సమయంలో కరెంట్ ఖాతా, సేవింగ్స్ ఖాతాల డిపాజిట్లు మాత్రం తగ్గాయి. ఏడు శాతం కంటే ఎక్కువ వడ్డీ రేటు కలిగిన టర్మ్ డిపాజిట్ల వాటా 2023 డిసెంబరులో మొత్తం టర్మ్ డిపాజిట్లలో 61.4 శాతానికి చేరింది. మార్చిలో ఇది 33.7 శాతంగా ఉంది. దాదాపు ఏడాది కాలంగా ఆర్‌బీఐ రెపోరేటును 6.5 శాతం వద్ద స్థిరంగా కొనసాగిస్తోంది. చివరిసారి 2023 ఫిబ్రవరిలో 6.25 శాతం నుంచి 6.5 శాతానికి పెంచింది. 2022 నుంచి పలు దఫాల్లో దాదాపు 250 బేసిస్ పాయింట్లు పెంచిన విషయం తెలిసిందే. 2023 అక్టోబరు డిసెంబరు మధ్య పెరిగిన టర్మ్ డిపాజిట్లలో మూడోవంతు రూ.లక్ష నుంచి రూ.1 కోటి మధ్య ఉన్నవేనని ఆర్‌బీఐ వెల్లడించింది. అంతక్రితం త్రైమాసికంలో ఈ వాటా 46.5 శాతంగా ఉంది. డిపాజిట్లలో మహిళా ఖాతాదారుల వాటా 2023 సెప్టెంబరులో 20.2 శాతంగా ఉండగా.. అది డిసెంబరు నాటికి 20.6 శాతానికి చేరింది. మరోవైపు డిసెంబరు డిపాజిట్లలో సీనియర్ సిటిజెన్స్ వాటా 20.1 శాతంగా ఉంది.

# పొంతన లేని జిడిపి లెక్కలు

## పడిపోయిన ఆదాయ, వినిమయం అయినా వృద్ధి గణంకాల ఉరకలు..?

న్యూఢిల్లీ :

మోడీ సర్కార్ విడుదల చేసిన జిడిపి గణంకాలకు వాస్తవ అంశాలకు అమాంతం పొంతన లేకుండా పోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో జిడిపి 8.4 శాతం పెరిగిందని ఎన్ఎస్ఒ గణంకాలు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ లెక్కలు గృహ వినియోగం, ఆదాయ పరిస్థితి వాస్తవికతకు విరుద్ధంగా ఉన్నాయి. గడిచిన నాలుగేళ్లలో వాస్తవ ఆదాయాల్లో కేవలం 3 శాతం మాత్రమే పెరుగుదల ఉందని 11 ఏళ్ల తర్వాత జాతీయ వ్యయ సర్వే (2022-23) విడుదల చేసిన లేబర్ ఫోర్స్ సర్వే (పిఎల్ఎఫ్ఎస్)లో పేర్కొంది. అనేక వినియోగదారుల ఉత్పత్తుల కంపెనీలు డిమాండ్ కొరతను ఎదుర్కొంటున్నాయి. దిగుమతుల్లోనూ భారీ తగ్గుదల, వ్యయాల్లో తగ్గుదలను సూచిస్తున్నాయి. 2023 డిసెంబర్ త్రైమాసికంలో దిగుమతులు 22 శాతం పతనం కాగా.. ఎగుమతుల్లో స్వల్పంగా 0.9 శాతం పెరుగుదల ఉంది. ప్రయివేటు వినిమయంలో 0.7 శాతం తగ్గుదల నమోదయ్యింది. ప్రజల ఆదాయాలు, వ్యయాలు, పొదుపు అంశాలు బలమైన వృద్ధిని తెలియజేస్తాయి. కానీ.. ప్రజల ఆదాయాల్లో పెద్ద పెరుగుదల లేకపోగా.. ఖర్చులు అమాంతం పెరగడంతో పొదుపు స్థాయిలు తగ్గిపోయాయి. రోడ్లు, రైల్వేలు, రక్షణ రంగ తదితర మౌలిక రంగ వసతులు 5.2 శాతం పెరుగుదల ఉండొచ్చని ఇటీవలి మధ్యంతర బడ్జెట్‌లో కేంద్రం అంచనా వేసింది. ఇది కూడా దేశీయ డిమాండ్‌లో తగ్గుదలను చూపిస్తోంది. గడిచిన జనవరిలో ఎనిమిది ప్రధాన మౌలిక రంగాల వృద్ధి 3.6 శాతానికి పరిమితమై.. 15 నెలల కనిష్ఠాన్ని తాకింది. రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, విద్యుత్తు తదితర రంగాల్లో పనితీరు పేలవంగా చోటు చేసుకుందని స్వయంగా కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన గణంకాల్లో తేలింది. దేశ పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో ఏకంగా 40.27 శాతం వాటా కలిగిన ఎనిమిది అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగాలు పేలవ ప్రదర్శన కనబర్చుతుంటే.. మరోవైపు జిడిపి భారీగా పెరగడం బిజెపి సర్కార్ మాయాజాలాన్ని స్పష్టం చేస్తోందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి డిసెంబర్‌లో ఎఫ్‌డిఐల్లో ఏకంగా 13 శాతం పతనమై 32.03 బిలియన్ డాలర్లకే పరిమితమయ్యాయి. కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, ట్రేడింగ్, సేవలు, టెలికం, ఆటో, ఔషధ, రసాయన రంగాల్లో ఎఫ్‌డిఐలు దిగజారినట్టు తేలింది. ఆదాయాలు తగ్గడం, దిగుమతుల్లో పతనం, ఎగుమతులు అంతంత మాత్రమే, ఎఫ్‌డిఐల్లో క్షీణత నేపథ్యంలో మరోవైపు జిడిపి అమాంతం పెరుగుదల తీవ్ర అనుమానాలకు దారి తీస్తోంది.



# కేంద్రానికి పిఎస్‌యుల బంఫర్ డివిడెండ్

## అంచనాలకు మించి అందజేత

### 11 మాసాల్లోనే రూ.51,556 కోట్లు

న్యూఢిల్లీ :

ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాలను ప్రయివేటు శక్తులకు తెగనమ్మడానికి ఎప్పుడూ ఆసక్తి చూపే బిజెపి సర్కార్ ఖాజానాకు అవే పిఎస్‌యులు ఊపిరిపోస్తున్నాయి. ఆ సంస్థలు అంచనాలు మించి రికార్డ్ స్థాయిల్లో డివిడెండ్‌లను అందిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) తొలి 11 మాసాల్లో కేంద్ర ప్రభుత్వానికి విత్త యేతర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు భారీ డివిడెండ్‌ను ప్రకటించాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ గణంకాల ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.51,556 కోట్ల డివిడెండ్‌ను అందించాయి. 2023-24లో విత్తయేతర పిఎస్‌యుల నుంచి రూ.50వేల కోట్ల డివిడెండ్ రావొచ్చని గత నెలలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో కేంద్రం అంచనా వేయగా.. అంతక్రితం తొలుత రూ.43,000 కోట్లు అందవచ్చని మోడీ సర్కార్ భావించింది. ఈ అంచనాలకు భిన్నంగా ఇప్పటికే అత్యధికంగా డివిడెండ్ ఆదాయాలు కేంద్రానికి చేరాయి. మరో నెల రోజుల్లో ఇంకా అనేక సంస్థలు డివిడెండ్‌ను ప్రకటించనున్నాయి. "ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి డివిడెండ్ రాబడి 55,000 కోట్లకు మించవచ్చు. విద్యుత్ వంటి వివిధ రంగాలలోని సిపిఎస్‌యులు బాగా పనిచేస్తున్నాయి." అని ఓ సీనియర్ అధికారి పేర్కొన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం 2022-23లో రూ.43వేల కోట్ల డివిడెండ్ అంచనా వేయగా.. రూ.59,533 కోట్లు ప్రకటించాయి. ఇంతక్రితం 2021-22లో రూ.46వేల కోట్లు అంచనా వేయగా రూ.59,294 కోట్లు, 2020-21 లో రూ.34,717 కోట్లు అంచనా వేయగా.. రూ.39,608 కోట్ల చొప్పున డివిడెండ్‌ను అందించాయి. ఒఎన్‌జిసి, గెయిల్, ఎన్‌టిపిసి, కోల్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఐఆర్ఎఫ్‌సి, సెయిల్‌తో సహా సిపిఎస్ఇలు ఈ ఆర్థిక సంవత్సరంలో డివిడెండ్‌లను అందించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాయి. మోడీ సర్కార్ బడ్జెట్‌లో అంచనా వేసిన దాని కంటే అధిక డివిడెండ్‌ను అందించి ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తున్నాయి. అయినా.. బిజెపి ప్రభుత్వం ఏడాదికేడాదికి పిఎస్‌యుల్లో వాటాల విక్రయాన్ని వేగవంతం చేయడం గమనార్హం.



# మోడీ సర్కారు మాయ !

## ఎన్నికల వేళ జిడిపికి రెక్కలు

## మూడవ త్రైమాసికంలో 8.4 శాతం పెరిగినట్టు ప్రకటన

బిజినెస్ డెస్క్ :

నరేంద్రమోడీ ప్రభుత్వం ఎన్నికల వేళ మరో మాయాజాలానికి పాల్పడింది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కుదించుకుపోవడంతో పాటు పెరుగుతున్న ధరలతో విలవిలలాడుతున్న సామాన్యుడి ఆగ్రహాన్ని పక్కదోవ పట్టించేలా, దేశ ఆర్థిక వ్యవస్థ బ్రహ్మాండంగా ఉన్నట్లు చూపుతోంది, దీనిలో భాగంగా క్షేత్రస్థాయి వాస్తవాలతో సంబంధం లేకుండా కాగితాలపై వృద్ధి లెక్కలను భారీగా పెంచివేసింది. ఒక్కసారి ఇంత వృద్ధి ఎలా సాధ్యమైందన్న ప్రశ్నలకు తావు లేకుండా చూసేందుకు గడిచిన ఆరు నెలల కాలపు వృద్ధి లెక్కలను కూడా పెంచుతూ సవరించింది. అనూహ్యంగా వెలువడిన ఈ గణాంకాల పట్ల దేశ వ్యాప్తంగా ఆర్థికరంగ నిపుణులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌బిఐతో పాటు, వివిధ రంగాల నిపుణులు వేసిన అంచనాలకు, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వృద్ధికి పొంతన లేకపోవడమే వారి ఆశ్చర్యానికి కారణం. కృత్రిమ వృద్ధి లెక్కలు దేశానికి భవిష్యత్తులో తీవ్ర హాని చేస్తాయని వారు హెచ్చరిస్తున్నారు. అయితే, బిజెపి నాయకులు, వారి మద్ధతు దారులు మాత్రం భారీ వృద్ధి పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### జిడిపి ఎంత

ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు (2023-24) తృతీయ త్రైమాసికం ( అక్టోబర్-డిసెంబర్)లో జిడిపి 8.4 శాతం పెరిగినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీసు (ఎన్ఎస్ఒ) గురువారం సాయంత్రం నివేదికను విడుదల చేసింది. అదే సమయంలో మొదటి, రెండవ త్రైమాసికపు గణాంకాల లెక్కలను కూడా సవరించింది. మొదటి త్రైమాసికం (ఏప్రిల్-జూన్) లో 7.8శాతం జిడిపి నమోదైనట్లుగా గతంలో ప్రకటించగా తాజాగా దానిని 8.2శాతంగా సవరించింది. రెండవ త్రైమాసికం (జులై- సెప్టెంబర్)లో 7.6 శాతంగా ఉన్న వృద్ధిని 8.1 శాతంగా పెంచింది. వీటి కొనసాగింపుగా తృతీయ త్రైమాసికంలో 8.4శాతానికి చేరినట్లు




పేర్కొంది. ఈ కాలంలో తయారీ, మైనింగ్, నిర్మాణాలు పుంజుకోవడంతో ఈ వృద్ధి సాధ్యమైందని ఈ నివేదిక పేర్కొంది. 2011-12 స్థిర ధరలతో పోల్చితే గడిచిన డిసెంబర్ త్రైమాసికంలో జిడిపి విలువ రూ.43.72 లక్షల కోట్లకు పెరిగింది. 2022-23 ఇదే త్రైమాసికంలో 4.5 శాతంగా వృద్ధి రేటు (రూ40.35 లక్షల కోట్లు)గా ఉంది. దాంతో పోలిస్తే తాజా నిర్ధారణ 8.4 శాతం చాలా ఎక్కువ కావడం గమనార్హం ఈ లెక్కల కోసం నిర్మాణ రంగం ఏకంగా 10.7 శాతం, తయారీ రంగం 8.5 శాతం పెరిగినట్టు కేంద్ర ప్రభుత్వం చూపింది.

### ఇవీ అనుమానాలు

రేరటింగ్ ఏజెన్సీలతో పాటు దిగ్గజ ఆర్థిక సంస్థల పరిశోధన సంస్థల అంచనాను మించి జిడిపి పెరుగుదల చోటు చేసుకోవడంతో ఎన్నికల మాయాజాలమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆర్‌బిఐ వేసిన అంచనాల ప్రకారం మూడవ త్రైమాసికంలో 6.5శాతం మాత్రమే వృద్ధి నమోదయ్యే అవకాశం ఉంది. ఎస్‌బిఐ రిసెర్చి గ్రూపు 6.7 -6.9 మధ్య వృద్ధిని అంచనా వేసింది. ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చి సంస్థ 6.5శాతానికే వృద్ధి పరిమితమయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఎకనామిక్ టైమ్స్ 15 మంది నిపుణులతో నిర్వహించిన పోల్ 6నుండి 7.2 శాతం మధ్య వృద్ధి వుండే అవకాశం ఉందని అంచనా వేసింది. 17 మంది ఆర్థికవేత్తల అభిప్రాయాలను ఆధారంచేసుకుని 6.64 శాతం కు వృద్ధి పరిమితమయ్యే అవకాశం ఉందని మింట్ పేర్కొంది. అన్ని సంస్థలు గత త్రైమాసానికన్నా తక్కువ వృద్ధినే అంచనా వేయగా, కేంద్ర ప్రభుత్వం మాత్రం భారీగా పెరిగిందని పేర్కొనడం గమనార్హం. ఆర్థిక వ్యవస్థలో గొప్ప సానుకూలాంశాలు లేవని, పెట్టుబడులు పెద్దగా పెరగలేదని నిపుణులు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకున్న తయారీ, నిర్మాణ రంగంలో కూడా భారీ వృద్ధి లేదని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులకు పెరుగుతున్న డిమాండే దీనికి నిదర్శనమని వారు వివరిస్తున్నారు.

# గిట్టుబాటు ధరపైనే ఆశలు

ఒంగోలు

రాష్ట్రంలో గురువారం నుంచి పొగాకు కొనుగోలు ప్రారంభం కానుంది. మూడు దశల్లో మొదలయ్యే వేలం మొదటగా ప్రకాశం జిల్లా ఒంగోలు, కొండపి కేంద్రాల్లో ప్రారంభించనున్నారు. ఇప్పటికే బోర్డు అధికారులు సమాచారం ఇవ్వడంతో రైతులు బేళ్లను సిద్ధం చేశారు. ఈ ఏడాది నవంబరులో వచ్చిన తుపానుకు పొగాకు తోటలు నిలువునా మునిగాయి. సుమారు 50 వేల ఎకరాల్లో పంట పోయింది. అప్పటికే ఎకరాకు రూ.50 వేలకు పైగానే పెట్టుబడి పెట్టారు. రూ.కోట్లలో నష్టం జరిగింది. బోర్డుగానీ, కేంద్రంగానీ ఆదుకోలేదు. తుపానుకు దెబ్బతిన్న తోటలన్నీ పీకేసి మళ్లీ నాట్లు వేశారు. దీంతో, పెట్టుబడులు రెట్టింపయ్యాయి. అష్టకష్టాలు పడి పొగాకు పండించారు. ధర క్వింటాలుకు రూ.25 వేలకు పైగా లేకపోతే నష్టపోతామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గిట్టుబాటు ధర అందించాల్సిన బాధ్యత పొగాకు బోర్డుపై ఉంది.బ్యారన్‌కు రూ.10 లక్షలు పెట్టుబడి!రాష్ట్రంలో సుమారు 22 వేల బ్యారన్‌లు ఉన్నాయి. 142 మిలియన్ కిలోలకు పంటను అనుమతించారు. ఈ ఏడాది ఈ స్థాయిలో పంట దిగుబడి ఉందా? అనేది అనుమానమే. ఎందుకంటే ముందుగా వేసిన తోటలు దెబ్బతిన్నాయి. వాటిని పీకేసి మళ్లీ నాట్లు వేశారు. దీంతో, జాప్యం జరిగింది. తోటలు సజావుగా లేవు. పైగా సాగునీరు లేనందున కూడా ఖర్చు భారీగా పెరిగింది. బ్యారన్‌కు ప్రకాశం జిల్లాలో పెట్టుబడి రూ.10 లక్షల వరకూ ప్రాంతాలను బట్టి అయింది. నీటి కోసం ఎకరాకు ఒకసారి తడి కోసం రూ.12 వేల నుంచి రూ.14 వేలు ఖర్చు పెట్టారు. ట్యాంకర్లతో నీటిని రప్పించి మొక్కలు వేశారు. తర్వాత ఇంజన్లు పెట్టి ఎక్కడ నీరుంటే అక్కడ నుంచి పైపులు వేసి తోటలు తడిపారు. ఆరుతడులను కూడా ఇంజన్లు, మోటార్లు ఉన్న సంస్థలకు కాంట్రాక్టు ఇచ్చారు. వాళ్లే ఎక్కడ నీళ్లుంటే అక్కడ నుంచి పైపుల ద్వారా తరలించి తోటలు తడిపారు. గతేడాది గరిష్ట ధర కన్నా పెరిగితేనే ఊరటగతేడాది వేలం ఆఖరులో వ్యాపారులు పోటీ పడ్డారు. గరిష్ట ధర కిలోకు రూ.289 లభించింది. కనిష్ట ధర రూ.150 ఇచ్చారు. దీంతో, వేలం ముగిశాక రైతులకు సగటు ధర రూ.225.73 దక్కింది. 181.02 మిలియన్ కిలోలు కొనుగోళ్లు జరిగాయి. 2022లో 120.99 మిలియన్ కిలోల పంట కొనుగోలు చేశారు. గరిష్ట ధర రూ.245 ఇవ్వగా, కనిష్ట ధర రూ.50కి మించలేదు. ఆ ఏడాది సగటు ధర రూ.179.17 ఉంది. గతేడాది ఇచ్చిన గరిష్ట ధర కన్నా ఎక్కువగా ఇస్తేనే రైతులకు ఊరట కలుగుతుంది. లేకుంటే నష్టాలపాలవుతారని అంచనా.

# సమ్మర్ అలవెన్స్‌కు మంగళం

## కేంద్ర ప్రభుత్వ విధానాలతో రెండేళ్లుగా చెల్లింపులు నిల్

## ఉపాధి కూలీలకు తప్పని పని భారం

## ఈ ఏడాదైనా అందించాలని వినతి

రాజమహేంద్రవరం

ఉపాధి హామీ కార్మికులకు వేసవిలో అందించే సమ్మర్ అలవెన్సులకు కేంద్ర ప్రభుత్వం రెండేళ్లుగా మంగళం పలికింది. ప్రతియేటా వేసవి నేపథ్యంలో నాలుగు నెలల పాటు ఉపాధి హామీ కూలీలకు సమ్మర్ అలవెన్సులు చట్టం ప్రకారం అందించాలని ఉంది. వేసవి నేపథ్యంలో పనిగంటలు తగ్గించి వేసవి అలవెన్స్‌ను ప్రభుత్వం అందిస్తుంది. ఆ విధంగా ఫిబ్రవరిలో 20 శాతం, మార్చి 25 శాతం, ఏప్రిల్, మే 30 శాతం, జూన్‌లో 20 శాతం సమ్మర్ అలవెన్స్ అందించేవారు. అయా రాష్ట్రాలు ఏర్పాటు చేసుకున్న సాఫ్ట్‌వేర్ ద్వారా అలవెన్స్ వివరాలు పొందుపర్చేవారు. కేంద్ర ప్రభుత్వమే స్వయంగా రూపొందించిన ఎన్ఐసి సాఫ్ట్‌వేర్ ద్వారా పనులు చేపడుతున్న క్రమంలో సమ్మర్ అలవెన్స్ ఆప్షన్ లేదు. కార్మిక సంఘాల నాయకులు అధికారులను ప్రశ్నిస్తే ఉదయం 6 గంటలకే పనులు ప్రారంభించి 11 గంటలకు ముగిస్తామని సమాధానం చెప్పుకొచ్చారు. అయితే ఆచరణలో భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఫొటో అప్‌లోడ్ సమస్యల కారణంగా ఉపాధి కూలీలు పని ముగించుకుని తిరిగి ఇంటికి చేరుకునే నాటికి మధ్యాహ్నం 2 గంటలవుతుంది. వేసవిలో పనులు చేస్తున్నప్పటికీ సమ్మర్ అలవెన్స్‌లు అందించడంలేదని కార్మికులు వాపోతున్నారు. ఉపాధి పనుల కల్పన లో కేంద్ర ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాల ఫలితమేనని స్పష్టమవుతుంది.

### జిల్లాలో ఆరు లక్షల పైగా జాబ్ కార్డులు

జిల్లాలో 1.89 లక్షల జాబ్ కార్డులు ఉన్నాయి. గ్రామాల్లో వ్యవసాయ కార్మికులతో పాటు పట్టభద్రులైన నిరుద్యోగులైన యువత కూడా ఈ పథకం ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఉపాధి పనులకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ 2022 నుంచి కేంద్ర కనుసన్నల్లోకి వెళ్లిన విషయం విదితమే. ఉపాధిపనులు గుర్తించడం నుంచి మార్పులు, చేర్పుల వరకు కేంద్ర ప్రభుత్వమే స్వయంగా పర్యవేక్షిస్తోంది. అప్పటి వరకూ వినియోగించిన టిజిఎ సాఫ్ట్ వేర్ స్థానంలో నేషనల్ ఎన్‌పర్‌మెటిక్ సెంటర్ (ఐఎన్ఐసి) సర్వర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీని ద్వారానే ఉపాధిహామీ పనులు వివరాలు పొందుపరుస్తూ పనులు నిర్వహిస్తున్నారు. కరోనా నియంత్రణలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన లాక్ డౌన్ జన జీవనాన్ని పూర్తిగా స్తంభింప చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో గడిచిన రెండేళ్లలో గ్రామాలలో కూలీలకు ఉపాధి పనులు కల్పించడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఈ పనులే కీలక భూమికను పోషించాయి.

### ఉపాధి చట్టానికి తూట్లు

గ్రామీణ ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించాలని వామపక్ష పార్టీలు పోరాడి సాధించిన ఉపాధి చట్టానికి గత కాంగ్రెస్ ప్రభుత్వ, ప్రస్తుత బీజేపీ అమలులో తూట్లు పొడుస్తున్నాయి. కేంద్ర బడ్జెట్లో నిధుల కోత ప్రతియేటా పరిపాటిగా మారింది. అధికార యంత్రాంగం నిర్లక్ష్యం మరో కారణంగా తెలుస్తుంది. అవినీతి అక్రమాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. ఉపాధి హామీ చట్టం ప్రకారం ఎవరైనా కూలీ పని అడిగిన 14 రోజుల్లో పని కల్పించాల్సి ఉంటుంది. లేని పక్షంలో నిరుద్యోగ భృతి చెల్లించాలి. కానీ గ్రామాల్లో నిబంధనలు సక్రమంగా అమలు కావడం లేదు. నూతన విధానం ద్వారా ప్రతీ పనికి జియోట్యాగింగ్ చేసిన తర్వాత నే పనులను ప్రారంభిస్తున్నారు. ఉపాధిహామీలో వస్తున్న మార్పులు, అలవెన్సులు ఆప్షన్ లేకపోవడంతో ఉపాధి కూలీలు నిరాశ చెందుతున్నారు.



# తాగునీటి సరఫరా కొన్ని నగరాల్లోనే : ప్రభుత్వ సర్వేలో వెల్లడి

## 485 సిటీల్లో 46 నగరాల్లోనే సరఫరా

న్యూఢిల్లీ :

స్వచ్ఛమైన తాగునీరు నగర ప్రజలకు సైతం అందడం లేదు. దేశవ్యాప్తంగా 485 నగరాల్లో (మునిసిపాలిటీ ప్రాంతాలు) 46 సిటీల్లోనే ఈ నీటి సరఫరా జరుగుతున్నది. ఈ విషయాన్ని ప్రభుత్వం ఒక జాతీయస్థాయి సర్వేలో కనుగొన్నది. ఈ సర్వేలో భాగంగా మునిసిపాలిటీ ప్రాంతాల్లో 25 వేల శాంపిళ్ల ఆధారంగా, 5.2 లక్షల పట్టణ గృహాల నుంచి స్పందనను తీసుకున్నారు. దీని ఆధారంగా నగరాలకు కేటాయించిన ర్యాంకులు వచ్చే వారంలో విడుదల కానున్నది. ఈనెల 5న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా 'పె జల్ సర్వేక్షన్'



అవార్డుల ప్రదానం జరగనున్నదని కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల సెక్రెటరీ మనోజ్ జోషి తెలిపారు. నగరాల మధ్య ఆరోగ్యకరమైన పోటీని పెంపొందించటమే ఈ సర్వే లక్ష్యమని ఆయన చెప్పారు. పూరీ, పూణే, నవీ ముంబయి, నాగ్‌పూర్, సూరత్, కోయంబత్తూర్ వంటి నగరాల్లోని కొన్ని వార్డులు 24 గంటల నీటి సరఫరాలో ముందున్నాయని మనోజ్ జోషి అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయగలరు..బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నరసింహ నాయక్



**అక్షిత న్యూస్ రాయపర్తి**

మండల కేంద్రంలో కుందూరు కృష్ణ రెడ్డి దొడ్డి (బాలరాజ్ దొడ్డి) లో బుధవారం రోజు మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించే మండల బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరవుతారని ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులుకార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మూనావత్ నరసింహ నాయక్ అన్నారు.

# విద్యుత్ షాక్ తో మరణించిన మృతుల కుటుంబాలను ఓదార్చిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**అక్షిత న్యూస్ రాయపర్తి**

పర్వతగిరి మండలం మోత్య తండా గ్రామంలో దుర్గమ్మ పండుగ సందర్భంగా విద్యుత్ షాక్ కి గురి అయ్యి రాయపర్తి మండలం జగన్నాథపల్లి గ్రామానికి చెందిన గూగులోతు దేవేందర్, తొర్రూరు మండలం జమస్థాన్ పురం గ్రామానికి చెందిన సునీల్, పర్వతగిరి మండలం మోత్య తండాకు చెందిన రవి సోమవారం నాడు విద్యుత్ షాక్ తగిలి మరణించిన విషయం తెలుసుకుని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేడు వారి స్వగ్రామాల్లో పార్థివ దేహాలను సందర్శించి, వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

# సీఎం పీఆర్ఓగా వి.శ్రీనివాస్ రావు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాసంబంధాల అధికారి (పీఆర్వో)గా సీనియర్ జర్నలిస్ట్ వి.శ్రీనివాసరావు (విఎస్ఆర్) నియమితులయ్యారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు మంగళవారం వెలువడ్డాయి. గత 20 యేళ్ళుగా జర్నలిస్టు వృత్తిలో శ్రీనివాస్ ఉన్నారు. ఈటీవీ, మహా న్యూస్, బిగ్ టీవీ తో పాటు పలు సోషల్ మీడియాలో రిపోర్టర్, ప్రజంటర్ గా శ్రీనివాస్ పని చేశారు. శ్రీనివాస్ స్వస్థలం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఊట్లపల్లి గ్రామం.ఆయన నియామకంపై గ్రామస్థులు, మిర్యాలగూడ జర్నలిస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# అంధకారంలో చిట్యాల ఆర్టిసి బస్టాండ్... కథనం

## అక్షిత న్యూస్....ఎఫెక్ట్

### - స్పందించిన ఆర్టీసీ అధికారులు






అంధకారంలో చిట్యాల ఆర్టీసి బస్టాండ్

**నల్గొండ అక్షిత బ్యూరో**

నల్లగొండ జిల్లా చిట్యాల మునిసిపల్ కేంద్రంలో వున్నా ఆర్టిసి బస్టాండ్ అంధకారంలో వెలుగుతుంది. అనే విషయంలో మంగళవారం ప్రచురించిన కథనానికి ఆర్ టి సి అధికారులు స్పందించి లైట్స్ బిగించి వెలుతురూ వచ్చేలా చేశారు. బస్ స్టాండ్ లో వెలుతురూ వచ్చే సరికి అక్కడ వున్నా ప్రయానికులు అక్షిత దినపత్రిక కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# ప్రజలే జెండా.. అభివృద్ధే ఎజెండా..

## -అందోలు అభివృద్దిపై దామోదర్ ప్రత్యేక నజర్..

## 138.11 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం...

## ఈ నెల 7న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు...

## ఏరాట్లు చేస్తున్న అధికారులు..





**అందోలు, అక్షిత ప్రతినిధి :**

సిలారపు దామోదర రాజనర్సింహా గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ రాజకీయాల్లో చెరగని ముద్రవేసిన అరుదైన అభివృద్ధి మాంత్రికుడు. రాజకీయాలకు అతీతంగా ప్రజలే జెండాగా పురోభివృద్ధే ఎజెండా లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రజానేత రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా గతంలో ఏ మంత్రిగా పనిచేసిన ఆ శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులను ఆందోల్ నియోజకవర్గం లో చేపట్టి తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్నారు. అభివృద్ధి అంటేనే దామోదర్ రాజనర్సింహా అన్నంతగా తనను తాను మార్చుకున్నారు. తాను గెలిచిన సందర్భాల్లో ఇతరులకు భిన్నంగా భవిష్యత్‌లో గుర్తుండే అభివృద్ధి పనులను చేపట్టం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. ప్రస్తుతం ఆయన మరోసారి ప్రాతినిత్యం వహిస్తున్న అందోలు నియోజకవర్గంపై ఫోకస్ పెట్టారు. ప్రస్తుతం వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేస్తున్న ఆయన ఆ శాఖకు సంబంధించి ఇప్పటికే వట్‌పల్లిలో 30 పడకల అసుపత్రి కోసం రూ.11.20 కోట్లను మంజూరు చేయగా, జోగిపేటలో మల్టిస్పెషాలిటీ అసుపత్రి, నర్సింగ్ కళాశాల, హస్టల్ మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేసారు. ఆయనకు అన్ని అంశాల పట్ల మంచి పట్టున్న ప్రజా నాయకుడిగా పదవి కంటే ప్రజలే ముఖ్యంగా , అభివృద్ధే మంత్రంగా నమ్ముతూ ఆందోల్ అభివద్ధిలో కంకణ బద్దులై మంత్రి దామోదర రాజనర్సింహ ముందుకు కదులుతున్నారు. ముఖ్యంగా జోగిపేట పట్టణాన్ని వ్యాపార పరంగా పూర్వ వైభవం తీసుకొస్తానని పలు సందర్భాల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఇందుకోసం అందోలు%--%జోగిపేట పట్టణంలో చెపట్టాల్సిన పనులపై ప్రణాళికలు రచించి కావలసిన నిధులను మంజూరు చేయించారు. ఈ నెల 7వ తేదీన వివిధ అభివృద్ధి పనులను చేపట్టేందుకు గాను రూ.138.11 కోట్ల పనులకు శంకుస్థాపనలు చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సర్వంసిద్ధం చేశారు.

**ప్రజా సంక్షేమమే శ్వాసగా ముందుకు..**

దామోదర రాజనర్సింహా వేసిన ప్రతి అడుగూ .. ఆ దిశగానే సాగుతాయి.ఆయన గతంలో మంత్రిగా పనిచేసిన సందరాభల్లో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు గుర్తుచేసుకుంటే ఇదంతా మరొకరి వల్ల సాధ్యమయుతుండేనా. .?అనిపించకపోదు. ప్రజాసేవలో అనుక్షణం తపించిపోయే సంకల్పబలం ఆయనకు మాత్రమే స్వంతమైంది. ప్రజలకు ఏం కావాలో.. అభివృద్ధి ఎంత అవసరమో.. ప్రజల సమస్యలు ఎలా తీర్చాలో ఆయనకు తెలుసు. అందుకే పదవి చేపట్టగానే అభివృద్ధిపై దృష్టి సారించాడు. అందోలు%--%జోగిపేట మున్సిపాలిటీలో అభివద్ధి పనుల కోసం రూ.138 కోట్లను మంజూరు చేయడంపై ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**రేపే అభివృద్ధి పనుల శంకుస్థానలకు శ్రీకారం..**

నియోజకవర్గ కేంద్రమైన అందోలు జోగిపేట ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నిలపడానికి అందోలు ప్రజల భాగస్వామ్యంతో వ్యాపార విస్తరణ కోసం మంత్రి దామోదర్ రూ.138 కోట్లను మంజూరు చేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని చిలిపిచెడ్, హత్నూర, కౌడిపల్లి మండలాలకు జోగిపేటను అనుసంధానం చేసి వ్యాపార సంబందాలు పెరిగేలా మంజీరా నదిపై వంతేన నిర్మాణం, అజ్జమర్రి నుంచి జోగిపేట వరకు రోడ్డు నిర్మాణానికి గాను రూ.80 కోట్లను కేటాయించారు. రోడ్డు పూర్తయితే సుమారుగా 40 నుంచి 50 గ్రామాల ప్రజల రాకపోకలు సులువుగా మారనున్నాయి.రూ.20 కోట్లతో సంగుపేట నుండి అన్నసాగర్ వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి వెడల్పు, డివైడర్, బట్టర్ ఫ్లై లైట్ల ఏర్పాటుకు శ్రీకారం. మహిళా పాలిటేక్నిక్ కళాశాల కంపౌండ్ వాల్‌కు రూ.98 లక్షలు, వ్యవసాయ పాలిటేక్నిక్ కళాశాల కంపౌండ్ వాల్‌కు రూ.48.50 లక్షలు, కేజీబీవీలోని బ్యాలేన్స్ పనులను పూర్తి చేసేందుకు గాను రూ.1.24 కోట్లు కేటాయించారు. జోగిపేటలోని ఎన్‌టీఆర్ స్టేడియం కంపౌండ్ వాల్, ఎల్ఈడీ లైటింగ్, ఇండోర్ స్టేడియంలో పనుల కోసం రూ.2 కోట్లను కేటాయించారు. అందోలు%--%జోగిపేట మున్సిపాలిటీకి అధునిక హంగులతో రూ.6 కోట్లతో స్వంత భవన నిర్మాణం, మున్సిపల్‌లోని 20 వార్డుల్లో అభివృద్ధి పనులను చేపట్టేందకు రూ.21 కోట్లను కేటాయించారు. అందోలు పెద్ద చెరువు కట్టను సుందరీకరణగా మార్చేందుకు రూ.2.50 కోట్లను కేటాయించారు. జోగిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంపౌండ్ వాల్‌కు రూ.93 లక్షలు, జూనియర్ కళాశాల కంపౌండ్ వాల్‌కు రూ.83 లక్షలను కేటాయించారు. ఆయా పనులకు సంబంధించి ఈ నెల 7వ తేదీన మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహా చేతుల మీదుగా శంకుస్థాపనలు చేసేందుకు సర్వం సిద్ధం చేశారు.

# నైపుణ్యాన్ని వెలికితీసేందుకు సైన్స్‌ఫేయిర్ దోహదం

## అందోలు మండల విద్యాధికారి బండి క్రిష్ణ

## విద్యార్థులు శాస్త్రీయ దక్పథాన్ని అలవర్చుకోవాలి

## అందోలు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆకుల రాంబాబు

## ఆకట్టుకున్న సైన్స్ ఫేయర్...

## ఆలోచింపజేసిన విద్యార్థుల ప్రాజెక్ట్ నమూనాలు





**అందోలు, అక్షిత ప్రతినిధి :**

విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్‌లు దోహదపడుతాయని మండల విద్యాధికారి బి.క్రిష్ణ అన్నారు. మంగళవారం జోగిపేట లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో సైన్స్‌ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ క్రిష్ణ హాజరై ఎగ్జిబిషన్లను తిలకించి అభినందించారు. వాటికి సంబందించిన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాద్యాయులు ప్రతి విద్యార్థిలో దాగిఉన్న సజనాత్మకతను వెలికి తీయాలన్నారు.ప్రకతి గురించి తెలుసుకోవడమే సైన్స్ అని, సమాజం గురించి తెలుసుకోవడం సోషల్ సైన్స్ అని పేర్కొన్నారు.ప్రకృతికి దగ్గరగా పరిశోదనలు జరుగాలని అభిప్రాయపడ్డారు.సైన్స్ ప్రాముఖ్యతను విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాద్యాయులు బోధన సాగించాలన్నారు.

**శాస్త్రీయ దక్పథాన్ని అలవర్చుకోవాలి: ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రాంబాబు**

ప్రస్తుత సమాజంలో ప్రపంచంతో పోటీపడాలంటే విద్యార్థి దశనుంచే శాస్త్రీయ దక్పదాన్ని అలవర్చుకోవాలని అందోలు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆకుల రాంబాబు అన్నారు. విద్యార్థులు సైన్స్‌పట్ల ఆసక్తిని పెంపొందించుకొని వినూత్న ఆలోచనలతో సాంకేతికతను అందిపుచ్చుకొని ఉన్నత స్థానానికి ఎదుగాలన్నారు. విద్యార్థులు రూపొందించిన పలు ఆవిష్కరణలు ఆలోనలు రేకెత్తించేలా ఉన్నాయన్నారు. వీటివల్ల విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తుందన్నారు. విద్యార్థులంతా సీవి రామన్‌ను ఆదర్శంగా తీసుకొని నూతన సైన్స్ రంగంలో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డ్రిస్టిక్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ అనంతరెడ్డి, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్ (రాజు), ఉపాధ్యాయులు గౌసోద్దీన్, సిద్దేశ్వర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్, నవీన్‌గౌడ్, సీని అర్టిస్టు ముప్పారం పద్మారావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో నిరుద్యోగం పెరుగుతుంది...

## ●రోజంతా జైశ్రీరాం నినాదాలు చేస్తే సరిపోతుందా..

## ●ఆకలితో మరణించాలని మోడీ కోరుకుంటున్నారు

## ●భారత్ జోడో న్యాయ యాత్రలో రాహుల్ గాంధీ

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇంకోసారి ప్రధాన మోడీపై విరుచు కుపడ్డారు ప్రజల రోజంతా జైశ్రీరామ్ నినాదాలు చేయాలని ఆకలితో అలాగే చనిపోవా లని మోడీ కోరుకు ంటున్నారని విమర్శించారు. భారత్ జోడో న్యాయ యాత్రలో భాగంగా మధ్యప్రదేశ్‌తో జరిగిన సభలో ఆ యన మాట్లాడారు నిరుద్యోగ యువ కులు రోజంతా సెల్ఫోన్లో రీల్స్ చూస్తూ జైశ్రీరామ్ నినాదాలు చేస్తు న్నారు కోరుకుంటున్నది కూడా ఇదే. ప్రజలు ఆకలితో అలమటిస్తున్న జై శ్రీరామ్ అన్నారు ఇంతకుముందు యువతకి రెండు హామీలు వున్నాయి. మొదట పెన్షన్ ఇస్తారు వాళ్ళు చనిపోతే గౌరవ వందనం కూడా స్వీకరిస్తారు మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన అగ్నిపథ్ స్కీం వలన సైనికులు ఇవన్నీ కోల్పోతున్నారని అన్నారు. దేశంలో నిరుద్యోగం పేదరికం నిరంతరం పెరిగిపోతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవట్లేదు అని ఆరోపించారు రాహుల్ యాత్రలో భాగంగా బిజెపి శ్రేణులు మోడీ జై శ్రీరామ్ నినాదాలు చేశారు.



# అధికారికంగా తేల్చని మానకొండూరు సమ్మక్క సారలమ్మ జాతర ఖర్చు?

## జాతరకు వచ్చిన ఆదాయం 20 లక్షల 13 వేలని తేల్చిన ఈఓ

## ఖర్చు లెక్కలపై ఈఓను నిలదీసిన ప్రజలు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

మానేరు నది ఒడ్డున వెలసినటువంటి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర 2024 ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరిగింది. నిరుకుల్ల ,వేగురుపల్లి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర కు వచ్చిన ఆదాయం 20 లక్షల 13వేలు వచ్చినట్టుజాతర నిర్వహణ అధికారి ముద్దసానిసాయిశంకర్ అధికారికం గా ప్రకటించారు.కానీ జాతర ముగిసిన ఇప్పటికీ పది రోజులు గడుస్తున్న జాతరకు అయిన ఖర్చు అధికారికంగావెల్లడించకుండా జాప్యం చేయడం పై పలు అనుమానాలు రేకేత్తిస్తున్నాయి. గత14 సంవత్సరాలుగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర గతంలో జాతర ఖర్చులెక్కలుతేలిన తర్వాత నే హుండీ ఆదాయం లెక్కించేవారు. కానీ ఈ సారి మాత్రం జాతర జరిగి పది లెక్కలు గడుస్తుంది ఇప్పటికీ లెక్కలు తేల్చకుండా ముందుగానే హుండీ లెక్కలు చేపట్టారు.జాతరకు వచ్చిన ఆదాయాన్ని బట్టి సుమారు అంచనాలకు మించిన ఆదాయాన్ని వ్యయం ఖర్చులు అధికంగా చూపెట్టే ప్రయత్నం చేస్తున్నట్లు పలువురు వ్యక్తం చేస్తున్నారు.

## ఖర్చు లెక్కలపై ఈవోను నిలదీసిన ప్రజలు

సోమవారం జాతరకు సంబంధించిన లెక్కలు చేపట్టారు. అధిక లెక్కలు రాశారంటూ కమిటీ సభ్యులు ఈవో చైర్మన్ ల మధ్య గొడవ జరిగింది. అక్కడికి వచ్చిన గ్రామ ప్రజలు ఆదాయానికి మించి ఖర్చు ఎలా చేశారని చైర్మన్ ఈవోను నిలదీశారు. ప్రజలుఅడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అక్కడి నుండి ఈవో చైర్మన్ వెళ్లిపోయారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# ఇటలీలో పాటల హంగామా

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న సోషియో ఫాంటసీ చిత్రం 'కల్కి 2898 ఏడీ'. నాగ్‌అశ్విన్ దర్శకుడు. చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. మే 8న ప్రేక్షకుల ముందుకురానున్న విషయం తెలిసిందే. ఈ సినిమా తాలూకు తాజా అప్‌డేట్ వెలువడింది. ఇటలీలోని సార్డినియా ద్వీపంలో ప్రభాస్, దిశాపటానీలపై ఓ పాటను చిత్రీకరిస్తున్నారు. సుందరమైన లొకేషన్లలో ఈ పాటను తెరకెక్కిస్తున్నారని, విజువల్స్ అబ్బురపరుస్తాయని చెబుతున్నారు. మహాభారత కాలంలో మొదలై 2898 కాలంలో ఈ చిత్ర కథ ముగుస్తుందని దర్శకుడు నాగ్‌అశ్విన్ ఇటీవల ఈ సినిమా తాలూకు కథ గురించి తెలిపారు. దీంతో ప్రేక్షకులు ఈ సినిమా ఆగమనం కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.



# హద్దులు లేని ప్రేమను పంచావ్

2005లో 'చాంద్ సా రోషన్ చెహ్రా'తో తెరంగేట్రం చేసింది మిల్కీబ్యూటీ తమన్నా. అదే ఏడాది మనోజ్ 'శ్రీ' చిత్రంతో టాలీవుడ్‌లో అడుగుపెట్టింది. మొత్తంగా 19ఏళ్ల కెరీర్‌ని పూర్తి చేసుకుంది తమన్నా. దాంతో తమన్నాపై అభిమానులు శుభాకాంక్షల వర్షం కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నటి కాజల్ కూడా మిల్కీబ్యూటీకి శుభాకాంక్షలు తెలుపుతూ అభిమానులు ఎడిట్‌చేసిన తమన్నా పోస్టర్‌ను తన వ్యక్తిగత సామాజిక మాధ్యమంలో షేర్ చేసింది. దానిపై తమన్నా స్పందించింది. 'నా కెరీర్ ఇంత హాయిగా సాగుతోందంటే కారణం నీ స్నేహం. ఇన్నేళ్లు నాకెంతో మద్దతుగా నిలిచావు. హద్దులు లేని ప్రేమను పంచావు. థాంక్యూ కాజూ..' అంటూ రిప్లయ్ ఇచ్చింది తమన్నా. ఇంకా చెబుతూ 'ఇంతమంది అభిమానుల్ని సంపాదించుకోగలిగాను. వారి ఉత్సాహమే నాలో శక్తిని రెట్టింపు చేస్తున్నది. రానున్న కాలం ప్రేమతో నిండిన లెక్కలేనన్ని జ్ఞాపకాలకు వేదిక కానుంది. మీ అందరికీ నచ్చే సినిమాలే చేస్తానని హామీ ఇస్తున్నా' అంటూ అభిమానులను ఉద్దేశించి పోస్ట్ పెట్టింది తమన్నా.







బాత్రూంలో ఫోటోలకు ఫోజులు ఇచ్చిన సమంత

# మల్టీస్టారర్ షురూ

తెలుగులో అప్పుడప్పుడు మల్టీస్టారర్ సినిమాలు పలకరించడం కామనే. సీతమ్మవాకిట్లో సిరిమల్లెచెట్టు, గోపాల గోపాల, ఆర్‌ఆర్‌ఆర్, ఎఫ్2, వెంకీమామ.. ఇలా మల్టీస్టారర్స్ వస్తూనేవున్నాయి. రానున్న భారీ మల్టీస్టారర్ అంటే అందరికీ గుర్తొచ్చే సినిమా 'కల్కీ 2898 ఏడీ'. ఇందులో ప్రభాస్, కమల్‌హాసన్, అమితాబ్, దుల్కర్ ఇలా చాలామంది స్టార్లు నటిస్తున్నారు. రాబోతున్న 'ఎన్‌బీకే 109' కూడా ఓ విధంగా మల్టీస్టారరే అనాలి. ఎందుకంటే అందులో బాలకృష్ణతో పాటు దుల్కర్‌సల్మాన్ కూడా నటిస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే టాలీవుడ్‌లో మల్టీస్టారర్‌కి తెరలేవనుంది. దుల్కర్ సల్మాన్, అడివి శేష ఇందులో నటించే స్టార్లు. దర్శకుడు పరశురామ్ దగ్గర పనిచేసిన ఓ యువ దర్శకుడు చెప్పిన కథ నచ్చడంతో ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందనేది లేటెస్ట్ న్యూస్.

# భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ మాజీ నేత!

నల్లగొండ అక్షిత బ్యూరో

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పార్లమెంటు ఎన్నికల కోలాహలం ఊపందుకుంది. జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో నిమగ్నమయ్యాయి. ఈక్రమంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆయనే, ఆమె అంటూ రకరకాల పేర్లు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోదరుడి కుమారుడు చంద్ర పవన్ రెడ్డి,పీసీసీ లీడర్ చామల కిరణ్ కుమార్ రెడ్డి, పున్న కైలాస నేత టికెట్ ఆశిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. కానీ అందులో కోమటిరెడ్డి సోదరుడి కుమారుడు చంద్ర పవన్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి మధ్య తీవ్ర పోటీ ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కానీ అనుహ్యంగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా కొత్త పేరు తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. ఆ కొత్త నాయకుడే తెలంగాణ తొలి శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్. నేతి విద్యాసాగర్ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు డీసీసీ అధ్యక్షుడిగా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత నాటి అధికార టీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం శాసనమండలి డిప్యూటీ చైర్మన్ గా కూడా రెండుసార్లు పదవిని అలంకరించారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత కొన్ని సంవత్సరాలు కార్యకర్త నుంచి డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ



వరకు సుమారు 30 ఏళ్లు ఆ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేసిన విషయం నకిరేకల్ నియోజకవర్గంలో అందరికీ తెలిసిందే. శాసనసభ ఎన్నికలలో నకిరేకల్ నియోజకవర్గంతో పాటు మిర్యాలగూడ నియోజకవర్గం ఎమ్మెల్యే గెలుపులో ఆయన కీలకపాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీలో హైదరాబాద్ నుంచి దేశ రాజధాని వరకు ముఖ్యమైన కాంగ్రెస్ పార్టీ నేతలు అందరితోనూ ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇదిలా ఉంటే బీజేపీ ఇప్పటికే బీసీ అభ్యర్థిని ఎంపీగా ప్రకటించిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ పార్టీ కూడా బీసీ అభ్యర్థులను బరిలోకి దించాలని ప్రయత్నిస్తున్న సమాచారం. ప్రతిపక్ష పార్టీలు బీసీలను బరిలోకి దించితే కాంగ్రెస్ పార్టీ ఉన్నత వర్గాలను పోటీలో నిలబెడితే అణగారిన వర్గాల నుంచి వ్యతిరేకత మొదలవుతుందని భవన్లో కాంగ్రెస్ పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా జిల్లాలో కోమటిరెడ్డి కుటుంబమే పెత్తనం చెలాయిస్తుందని ఆరోపణలు వచ్చే అవకాశం ఉందని కూడా అధిష్టానం మదిలో మెదులుతున్నట్లు తెలుస్తోంది. అంతే కాకుండా నల్గొండ పార్లమెంట్ సభ్యుడిగా ఇప్పటికే కుందూరు రఘువీర్ రెడ్డి పేరు ఖరారైన దృష్ట్యా, భువనగిరి పార్లమెంటు అభ్యర్థి కూడా రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వడం వల్ల తప్పుడు సంకేతాలు వెళ్తాయని భావిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో సీనియర్ నేతలుగా ఉన్న జానారెడ్డి, రామిరెడ్డి దామోదర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా నేతి అభ్యర్థిత్వానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుంది

### తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం సహకారంతో కస్తూర్బా పాఠశాలకు లాప్ టాప్ లు ఆట సామాగ్రి పంపిణీ చేసిన ఎమ్మెల్యే







అక్షిత న్యూస్ రాయపర్తి

మనకోసం మన గెలుపుకోసం నిరంతరం కష్టపడే నాన్నని, మన ప్రతి పిలుపులోను ప్రతి భాదలోనూ తోడనైన అమ్మని, విద్య బుద్దులను నేర్పిన గురువులను ఎన్నటికీ మర్చిపోకూడదు అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు మంగళవారం నాడు తిరుమలాయపల్లి గ్రామంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం వారి సహకారంతో లాప్టాప్ లు క్రీడా సామాగ్రి ఇతర వస్తువులను పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని పాఠశాల అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందిస్తున్న తెలంగాణ డెవలప్మెంట్ బాధ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమా నియోజకవర్గ పాఠశాల అంటే మా పాఠశాలే, మా పాఠశాల విద్యార్థినిలకు అవసరమైన సామగ్రిని అందించినందుకు తెలంగాణ డెవలప్మెంట్ ఫోరమ్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామువిద్యార్థినిలు అందరూ కష్టపడి చదవలి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలి, మీ పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలి. మీ అందర్నీ చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూపది మందికి సాయం చేసే గుణం, పది మంది కడుపు నింపే గుణం కలిగి ఉండాలని మానవ సేవే మాధవ సేవ అని సేవ చేసే గుణాన్ని అలవర్చుకోవాలని తల్లిదండ్రులను విద్యాని బుద్ధులు నేర్పిన గురువులను మర్చిపోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం బాధ్యులు మట్ట రాజేశ్వర రెడ్డి నరేందర్ రెడ్డి మురళి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్ మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఎంపీపీ అనిమి రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## బహదూర్ పల్లి భూవివాదంలో ఇరువురి పై కేసు నమోదు..

మేడ్చల్, అక్షిత బ్యూరో :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పురపాలక పరిధిబహదూరపల్లి సర్వే నంబర్ 63 భూవివాదంపై ఇరువురిపై కేసు నమోదైనట్లు దుండిగల్ సిఐ శంకరయ్య తెలిపారు,ఫిబ్రవరి 5న జీడిమెట్ల ప్రాంతానికి చెందిన ప్రవీణ్ పటేల్ బహదూరపల్లి సర్వే నంబర్ 63 భూమిలోని 2080 గజాల స్థలాన్ని 2012 లో తుడుము రాములు దగ్గర కొనుగోలు చేసి రిజిస్రేషన్ చేసుకొని ఫ్రీకాస్ట్ పలకలు వేసుకొని అట్టి పలకలపై తమ పెరు రాసుకోగా బహదూరపల్లి కి చెందిన కౌన్సిలర్ ఏ సత్యనారాయణ,బండ నర్సమ్మ తదితరులు తమ పలకలపై పెరు తొలగించి వారిపేరు రాసుకున్నారన్న ఫిర్యాదుతో ఎఫ్ ఐ ఆర్ 147/2024 ఆధారంగా సెక్షన్ 447,427,506 ఐపిసి కింద కౌన్సిలర్




సత్యనారాయణకు,బండా నర్సమ్మ పై కేసు నమోదు చేశామన్నారు,సర్వే నంబర్ 62/1/ఏ,63 ఉన్న తమ ఆస్తులను రౌడీలు,ముంట సనత్ నగర్ కు చెందిన మహిళలతో జీడిమెట్ల చెందిన ప్రవీణ్ పటేల్,చేతన్ పటేల్,సైలెందర్ తదితరులు తమ ఆస్తులను ధ్వంసం చేసి ఆక్రమించేందు ప్రయత్నిస్తున్నడన్నకౌన్సిలర్ సత్యనారాయణ,షేక్ సర్దార్ తదితరులు ఈ నెల 3న ఫిర్యాదు చేయడంతో ఫిర్యాదు ఆధారంగా సెక్షన్ 447,427,506 ఐపిసి రెడ్ విత్ 34 ఆధారంగా ప్రవీణ్ పటేల్,చేతన్ పటేల్,సైకేందర్ పై కేసు నమోదు చేసినట్టు దుండిగల్ సిఐ సిహెచ్ శంకరయ్య తెలిపారు. 2023 లో రత్నమాల దగ్గర సర్వే నంబర్ 62/1/ఏ లో 2400,గజలు సర్వే నంబర్ 63 లో అక్కినబోయిన బాలమ్మ,పెంటయ్య దగ్గర 168 గాజాలు కొనుగోలు చేసి ఫ్రీ కాస్ట్ పలకలు ఏర్పాటు చేసుకోగా ప్రవీణ్ పటేల్ ధ్వంసం చేసి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని సత్యనారాయణ ఆరోపించారు.

## గృహజ్యోతి నమోదుకు బారులు తీరిన ప్రజలు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

అన్ని అర్హతలుండి గృహజ్యోతి పథకం రాని వినియోగదారులు ప్రజాపాలన దరఖాస్తులో పొందుపరిచిన రేషన్ కార్డు వివరాలు ఆధార్ కార్డు వివరాలు అన్ని మండలాల వారు మండల పరిషత్ ఆఫీస్లలో, పట్టణం వారు మున్సిపాలిటీలో సరి చేసుకునేందుకు వినియోగదారులు మంగళవారం బారులు తీరారు. మిర్యాలగూడ మండలంలో పోర్టల్ లాగిన్ కాకపోవడంతో లిఖిత పూర్వకంగా నమోదు చేస్తున్నారు. లాగిన్ అయిన తరువాత మిర్యాలగూడ ఈఆర్ఓ డివిజన్ ఆఫీసులో ఇంటి కరెంట్ బిల్లు మండల పరిషత్ ఆఫీసు, మునిసిపాలిటీ నుండి పొందిన కంప్యూటర్ రసీదు కరెంట్ ఆఫీసులో చూయించి గృహజ్యోతి పథకం కింద నమోదు చేయించుకోగలరన్నారు. జీరో యూనిట్ బిల్లు రానివారు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా మండల పరిషత్ ఆఫీసులో పోర్టల్




లాగిన్ అవుతుందన్నారు. ఇంటి సర్వీస్ నెంబరు రేషన్ కార్డు నెంబరు ఆధార్ కార్డు నెంబరు, మొబైల్ నెంబరు మరొకసారి నమోదు చేయించుకుంటే ప్రతి వినియోగదారుడుకి జీరో బిల్ వస్తదన్నారు. అర్హులైన వినియోగదారులు అందరూ విద్యుత్ సంస్థకు సహకరించాలని కోరుతూ విద్యుత్ అధికారులు తెలిపారు

## ప్రజాపాలన సేవకేంద్రాలు షురూ

### ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి






నల్గొండ, అక్షిత ప్రతినిధి :

ప్రజా పాలనలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులలో ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ నంబర్, విద్యుత్తు వినియోగదారాల నంబర్ తదితర వివరాలను సరి చేసేందుకు" ప్రజా పాలన సేవా కేంద్రాలను" ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఎనర్జీ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్ ఏ ఎం రిజ్వి జిల్లా కలెక్టర్ తో కోరారు. మంగళవారం హైదరాబాదు నుండి ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీ ల అమలులో భాగంగా ఇటీవల గృహ జ్యోతి పథకానికి, అలాగే ఏల్పిజి సిలిండర్ కి సంబంధించి గ్యాస్ కనెక్షన్ నెంబర్ , విద్యుత్ వినియోగదారుల యుఎస్సీ నెంబర్ల ను సారి చేయటం,అలాగే పొరపాటున సదరు నంబర్లు ఇవ్వని వారినుండి వాటిని సేకరించేందుకు ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇదివరకే ఆదేశించడం జరిగిందని, ఎంపీడీవో కార్యాలయాలు ,మున్సిపల్ వార్డులలో వీటిని ఏర్పాటు చేసి సమాచారాన్ని సేకరిస్తున్న విషయాన్ని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు ఎల్పిజి గ్యాస్ నెంబర్, బ్యాంకు పాస్ బుక్ మొదటి పేజీ జిరాక్స్, అలాగే ఆధార్ కార్డు, రేషన్ కార్డు నంబర్లు, ఎలక్ట్రిసిటీ బిల్ అన్ని వివరాలను ప్రజా పాలన సేవా కేంద్రాలలో సమర్పించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజా పాలన సేవా కేంద్రాలను అమల్లోకి తెచ్చి ప్రజలకి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. పౌరసరఫరాల కమిషనర్ డి ఎస్ చౌహాన్ ,ఎస్పీడీసీఎల్ సిఎండి ముషరఫ్ అలీ,సి జి జి డిజి రాజేంద్ర నింజె తదితరులు ప్రజాపాలన సేవా కేంద్రాలపై పలు సూచనలు చేశారు. కాగా జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీ రెడ్డి

అక్షిత న్యూస్ రాయపర్తి

పర్వతగిరి మండలం మోత్య తండా గ్రామంలో దుర్గమ్మ పండుగ ఏర్పాట్లలో నిమగ్నమైన వారిపై ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తెగిపడి విద్యుదగాదం తో సోమవారం రాత్రి ముగ్గురు వ్యక్తులు మృతి చెందగా మృతి చెందగా వారిలో పాలకుర్తి నియోజకవర్గం చెందినరాయపర్తి మండలంలోని జగన్నాథపల్లి గ్రామానికి చెందిన గూగులోతు దేవేందర్, తొర్రూరు మండలంలోని జమస్థాన్ పురం గ్రామానికి చెందిన సునీల్ ల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్



రెడ్డి పరామర్శించి ప్రఘాడసానుభూతిని తెలిపారు. వారి కుటుంబాలను పార్టీ మరియు ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి వెంట తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## ఆరెగుడెం దుర్గమ్మ బోనాల పండుగలో మాజీ మంత్రి ఎర్రబెల్లి

అక్షిత న్యూస్ రాయపర్తి

మండలంలోని ఆరెగూడెం గ్రామంలో మంగళవారం నాడు నిర్వహించిన దుర్గమ్మ బోనాల పండుగలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని దుర్గమ్మ గుడికి వెళ్ళి, కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ, గ్రామస్థులకు దుర్గమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామం మొత్తం పండుగ చేసుకోవడం, చుట్టాలు పక్కాలతో ఉండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరి మీదా ఉండాలని కోరుకున్నారు. మాజీ మంత్రితో పాటు ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



## వరల్డ్ కంజ్యుమర్స్ రైట్స్ జిల్లా ప్రింట్ మీడియా ఇన్చార్జి గా రమావత్ రాజు నాయక్

నాంపల్లి, అక్షత న్యూస్:



వరల్డ్ కంజ్యూమర్స్ రైట్స్ జిల్లా ప్రింట్ మీడియా ఇన్చార్జి గా రమావత్ రాజు నాయక్ ని ఆ సంస్థ జాతీయ చైర్మన్ బలగం పూర్ణ చందర్ గౌడ్ నియమించినట్లు రాజు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారుల శ్రేయస్సు కోసం,దళారీ వ్యవస్థను నిర్మూలించాలని సమాజంలోని ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అదించే విధంగా ఈ వరల్డ్ కంజ్యూమర్స్ రైట్స్ పని చేస్తుందన్నారు. నాణ్యత పరమైన లోపలున్న సేవ లోపం ఉన్న వినియోగదారులకు ఏ ఇతర సమస్యలున్న తమ దృష్టికి తీసుకుని వస్తే వెన్నంటి ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా వివిధ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరుస్తామన్నారు .వినియోగదారుల హక్కుల గురించి మరియు చట్టాల పైన అవగాహన కల్పిస్తామన్నారు. అవకాశం కల్పించినా వరల్డ్ కంజ్యూమర్స్ రైట్స్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తప్పులు లేకుండా ఓటర్ జాబితా సిద్ధం చేయాలి.. కలెక్టర్ హరి చందన

నల్గొండ, అక్షిత ప్రతినిధి :

ఓటరు జాబితా శుద్దీకరణలో భాగంగా జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. మంగళవారం ఆమె మునుగోడు మండల కేంద్రంలో ఆకస్మికంగా పర్యటించారు. ముందుగా మునుగోడు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ధరణి వెబ్ సైట్లో దరఖాస్తులను, ఫైళ్ల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి



తహసిల్దార్ కు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి అక్కడే ఉన్న బిఎల్ఓ లతో ముఖాముఖి మాట్లాడారు. ఓటరు జాబితాలో సవరణలో భాగంగా చనిపోయిన వారి పేర్ల తొలగింపు, శాశ్వతంగా వలస వెళ్లినవారు ,అలాగే చిరునామా మార్పు తదితర సవరణలన్నింటిని సరిగా చేసింది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఏలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా ఓటర్ జాబితా శుద్దీకరణ చేయాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. అనంతరం గుండ్లూరి గూడెంలో పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, ఆర్డిఓ డి .సుబ్రహ్మణ్యం, మునుగోడు తహసిల్దార్ నరేందర్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
బుధవారం, 6 మార్చి 2024 పేజీలు : 8



ఆ పార్టీతో కేసీఆర్ పొత్తు ఫిక్స్



వార్త 8లో

# ప్రజలందరికీ పథకాలు అందాలన్నదే మా లక్ష్యం



**ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**అక్షిత న్యూస్ రాయపర్తి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఇచ్చిన హామీ ప్రకారం నాలుగు పథకాలను అమలు చేసిందని ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు చేరుతాయని, ఎవరు అధైర్య పడకూడదాని అన్ని విధాలుగా పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉటుందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. రాయపర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నాడు ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించిన యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించామని, ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిషన్ ఎమ్మార్వో శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు, ఎంపీపీ జీనుగు అనిమి రెడ్డి అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి తదితరులు, పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ నాయకుల పుట్టినరోజు వేడుకలు

వార్త 8లో

వార్త 2లో



## ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయండి



## గ్రంధాలయానికి శంఖుస్థాపన చేసిన మంత్రి పొంగులేటీ

వార్త 8లో

## వరంగల్ సిపి కి అయ్యప్ప స్వామి వారి శేశవస్త్ర ప్రసాదం అందించిన అర్చకులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ వ్యవస్థాపక నిర్వాహకులు బ్రహ్మశ్రీ టీ ఆర్ బాల సుబ్రహ్మణ్య శర్మ ఆలయ అర్చకులు గణపతి శర్మ వరంగల్ పోలీస్ కమిషనర్ ను వారి కార్యాలయములో "కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ని మర్యాదపూర్వకముగా కలిసి అయ్యప్ప స్వామి వారి శేషవస్త్ర ప్రసాదమును ఇచ్చి ఆశీర్వదించారు.

# నేలకొండపల్లి డిగ్రి కళశాలను రాష్ట్రంలోనే మోడల్ కళాశాలగా తీర్చిదిద్దాలి

**-మంత్రి పొంగులేటి**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి డిగ్రి కళశాలను రాష్ట్రంలోనే మోడల్ కళాశాలగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రెవిన్యూ హౌజింగ్ సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ (మోడల్) డిగ్రీ కళాశాలలో రూ. 12 కోట్ల వ్యయంతో నిర్మించిన అదనపు వసతులు వసతి గృహాల సముదాయానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. కళాశాల పరిశీలన తర్వాత రాష్ట్రంలో ఈ తరహా 3 కళాశాలలు ఉన్నట్లు అందులో మన కళాశాల ఒకటని అన్నారు. త్వరలోనే సాంకేతిక కోర్సులు వచ్చేట్లు అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి కావాల్సిన నిధులు మంజూరు చేసి రోల్ మోడల్ గా 3 కళాశాలల్లో నేలకొండపల్లి కళాశాలను బెస్ట్ కళాశాలగా మారుస్తామ న్నారు. విద్య పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని విద్య లేకపోతే ...మిగతా 2లో



## అక్షిత క్యాలెండర్ ఆవిష్కరణ

వార్త 8లో

# ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయండి

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

జిల్లాలలో ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్. ఏ. ఎం. రిజ్వి అన్నారు. మంగళవారం హైద్రాబాద్ సెక్రటేరియట్ నుండి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహన్ ఇతర శాఖల ఉన్నతాధికారులతో కలసి ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తుల పరిశీలన పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాల ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను మండలాల్లో, మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని సూచించారు. గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలపై లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తుల అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యంగా లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తులో అప్లికేషన్ నెంబర్, ఆధార్ లింకేజీ, గ్యాస్ కన్స్యూమర్ నంబర్, రేషన్ కార్డు నెంబర్, సెల్ నంబర్ తప్పక ఉండేలా పరిశీలన చేయాలని సూచించారు. ఒకే కుటుంబంలో ఉండి రెండు దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలను క్షున్నంగా పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. జిల్లా వారీగా నివేదికలను జిల్లా కలెక్టర్ ల లాగిన్ ద్వారా పంపించాలని అన్నారు.తదుపరి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ వెబెక్స్ ద్వారా అన్ని మండలాల ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు గృహ జ్యోతి, మహాలక్ష్మి పదాకాలు అందే విదంగా కృషి చేయాలని సూచించారు. ఈ కన్ఫెరెన్సు లో జెడ్.పి సి.ఈ. ఓ అప్పారావు, డి.ఎస్.ఓ మోహన్ రావు, డి ఏ ఓ. శ్రీధర్ రెడ్డి, సి.పి.ఓ కిషన్, డిటి డివో. శంకర్, శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తపస్ పల్లి రిజర్వాయర్ ను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు....



**మండలానికి నీళ్లు వచ్చే విధంగా అధికారులు కృషి చేయాలి....**

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి....**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకుతపస్ పల్లి రిజర్వాయర్ ను బచ్చన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. అనంతరం డి ఈ, ఏఈలతో చర్చించారు. జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రైతులకు నీటి సమస్య పై దృష్టి మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రిజర్వాయర్ ను సందర్శించి, అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు నీటి సమస్య లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు. ఏ ఈ, డిఈ లతో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడి ప్రజలకు సమస్య లేకుండా నీళ్లను విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలియజేశారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసిందని అన్నారు. అప్పటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి జనగామ నియోజకవర్గానికి అన్యాయం చేశాడని అన్నారు. ప్రతి మీటింగ్లో బచ్చన్నపేట పేరు చెప్పడం తప్ప బచ్చన్నపేటకు మండలానికి కేసిఆర్ చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు వంచా వెంకట్ రెడ్డి, సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు అల్వాల ఎల్లయ్య, పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ ,మాజీ సర్పంచ్ బండ కింది హరిబాబు గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు చల్ల సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్, ఎర్రోళ్ల నరసింహ యాదవ్ , కాయిత గణేష్,కొన్నే బాల్ నర్సు, ఆరుగొండ విజయకాంత్, బైరి నరసింహులు,ఎర్రోళ్ల రాజు యాదవ్ జనగామ నియోజకవర్గ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు మూడు నెలలు పార్టీ కోసం కష్టపడండి ...వచ్చే ఐదు సంవత్సరాలు మీకోసం మేము కష్టపడతాం



**అక్షిత న్యూస్ రాయపర్తి (తొర్రూరు)**

తొర్రూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్రెడ్డి నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సోషల్ మీడియా వారియర్స్ కి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. వారు మాట్లాడుతూసిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎదురులేని శక్తిగా ఆవిర్భవించిందనిరెండు మూడు నెలలు పార్టీ ఎన్నికలకోసం కష్టపడండి, రాబోయే ఐదు సంవత్సరాలు మీకోసం మేము కష్టపడుతాం, ఇపుడున్న పరిస్థితుల్లో ఎన్నిక ఏదైనా గెలుపు హస్తం పార్టీదేననిరాజకీయ లబ్ధికోసమే ప్రతిపక్ష పార్టీలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయి, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష పార్టీలకు ధీటుగా సమాధానం ఇవ్వండి అండగా మేము ఉంటామమన సోషల్ మీడియా చాలా వీక్ గా ఉంది అని ప్రచారం జరుగుతుంది, దానిని తిప్పికొట్టాలి, ప్రతిరోజు ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే విదంగా పని చెయ్యాలి సోషల్ మీడియాలో ప్రతిపక్షాల అసత్యప్రచారాలను తిప్పికొట్టాలి మీకు అన్ని విధాలుగా అండగా ఉంటాము, మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రజలకు చేరవేసే బాధ్యత సోషల్ మీడియా బాద్యులు తీసుకోవాలి పార్టీ పటిష్ఠత కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుంది అధైర్యపడొద్దు అండగా మేము ఉంటాం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మరియు పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదు, పార్టీలో చేరాలని చాలా మంది చూస్తున్నారు, ఎవరు పార్టీలోకి వచ్చిన మీ గుర్తింపు మీకే ఉంటుందిసీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఎదురులేని పార్టీగా కాంగ్రెస్ ఆవిర్భవించింది, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రధాన ఎజెండాగా సిఎం రేవంత్ రెడ్డి గారు ముందుకువెళ్తున్నారు అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే కమిటీల నియామకం జరుగుతుందన్నారు, పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడితే వారిపై చర్యలు తప్పవు. కార్యకర్తల భవిష్యత్తు మాకు ముఖ్యం, సోషల్ మీడియా సైనికులను కాపాడుకుంటాం, అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పని చెయ్యండి, పార్టీ బలోపేతాని కి కృషి చెయ్యండి, రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండండి అని సోషల్ మీడియా వారియర్స్ కి దిశా నిర్దేశం చేశారు.

# నేలకొండపల్లి డిగ్రీ కళశాలను రాష్ట్రంలోనే మోడల్ కళాశాలగా తీర్చిదిద్దాలి

(మొదటి పేజీ తరువాయి)

వెనుకబాటుతనమేనని ఆయన తెలిపారు.నిరుద్యోగ యువతకు ఉపాధికల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి 85 రోజుల్లోనే 28 వేల ఉద్యోగాల నియామకం చేశామన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో టీఎస్ పీఎస్సిని ప్రక్షాళన చేశామని క్వాలిటీ టీమ్ తో ఏర్పాటు చేసి కొన్ని వేల ఉద్యోగాలకు గ్రూప్ 1, 2, 3, 4 ల క్రింద నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. మెగా డిఎస్సి ని ప్రకటించి 11062 ఉద్యోగాల నియామకం చేయనున్నట్లు మంత్రి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు బలోపేతం చేసి ప్రయివేటు విద్యాసంస్థలను మరిపించేలా ప్రభుత్వం పకడ్బందీ కార్యాచరణ చేయనుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత శిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి డా. సౌందర్య జోసెఫ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. పరంజ్యోతి విద్యాశాఖ ఇఇ నాగశేషు జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్ నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన జనగామ డీసీపీ....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో జరగబోయే జాతరకు భక్తులకు ఇబ్బంది కలగవద్దు అని ముందస్తుగా డి సి పి సీతారాం ఏసీపి ఎస్ దామోదర్ రెడ్డి నర్మేట సిఐ సాయి రమణ బచ్చన్నపేట మండల ఎస్సై సతీష్ లు బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించడం జరిగింది. సిద్దేశ్వర స్వామి టెంపుల్ పార్కింగ్ ఆలయ ప్రాంగణము అగ్నిగుండ స్థలము పర్యవేక్షించడం జరిగినది. ఇందులో పాల్గొన్నవారు సిద్దేశ్వర స్వామి ఆలయ కార్య నిర్వహణ అధికారి చిందం వంశీ ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

ప్రజలకు చేరాల్సిన పి.డి.ఎఫ్. బియ్యాన్ని గుట్టు సప్పుడు కాకుండా విచ్చలవిడిగా అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారు. అని నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం తెల్లవారుజామున నాంపల్లి ఎస్ఐ లచ్చిరెడ్డి సిబ్బందితో యుక్తంగా మెల్లవాయి శివారు లో గల మల్లికార్జున రైస్ మిల్ నందు తనిఖీ నిర్వహించగ 2 వాహనాలలో తరలించడానికి సిద్దంగా ఉన్న 75 క్వింటాళ్ల రేషన్ బియ్యం ను గుర్తించి అట్టి వాహనాలను స్వాధీన పర్చుకొని, వాహనాల డ్రైవర్లు రైస్ మిల్లు యజమాన్యం పై కేస్ నమోదు చేసి దర్యాప్తు జరుపనైనది. అని ఎస్ఐ లచ్చిరెడ్డి తెలిపారు.



# బీఎస్పీతో గౌరవప్రదమైన పొత్తు ఉంటుంది- కేసీఆర్

**నల్లగొండ అక్షిత బ్యూరో**

త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీఎస్పీ పార్టీల మధ్య పొత్తు కుదిరింది. రాష్ట్రంలోని 17 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేయాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిర్ణయించారు. పొత్తు అంశంపై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడితో కేసీఆర్ నిర్ణయించారు. బంజారా హిల్స్‌లోని నంది నగర్ నివాసంలో కేసీఆర్‌ను ప్రవీణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ భేటీ సందర్భంగా పొత్తుపై చర్చించారు. ఈ సమావేశంలో హరీశ్‌రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, బాల్క సుమన్‌తో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు. భేటీ ముగిసిన అనంతరం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. బీఎస్పీతో గౌరవప్రదమైన పొత్తు ఉంటుందని కేసీఆర్ స్పష్టం చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. బీఎస్పీ హైకమాండ్‌తో మాట్లాడి అనుమతి తీసుకున్నారు. ఆ తర్వాత బీఆర్ఎస్, బీఎస్పీ కలిపి పని చేయాలని నిర్ణయించామన్నారు కేసీఆర్. సీట్ల సర్దుబాటు, పొత్తు విధివిధానాలతో పాటు మిగతా విషయాలన్ని రేపు, ఎల్లుండి ప్రకటిస్తాం. కొన్ని సీట్లలో వారు, మేం కొన్ని సీట్లలో పోటీ చేస్తాం. నాగర్‌కర్నూల్ నుంచి ప్రవీణ్ కుమార్ పోటీ చేస్తారా..? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. పెద్దపల్లి నుంచి పోటీ చేయొద్దా..? రాష్ట్ర అధ్యక్షుడు కదా.. వరంగల్ నుంచి కూడా పోటీ చేయొచ్చు. జనరల్ సీట్లలో కూడా పోటీ చేయొచ్చు అని కేసీఆర్ తెలిపారు.





## కాంగ్రెస్, బీజేపీతో తెలంగాణకు ముప్పు..

## అందుకే బీఆర్ఎస్‌తో పొత్తు...

**– బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

కాంగ్రెస్, బీజేపీతో తెలంగాణకు ముప్పు ఉందని, అందుకే బీఆర్ఎస్‌తో కలిసి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో సమావేశం ముగిసిన అనంతరం ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు.ఈ రోజు కేసీఆర్‌ను కలిసినందుకు ఆనందంగా ఉంది. సెక్యులరిజం ప్రమాదంలో ఉన్నది. ఈ దేశాన్ని చిన్నాభిన్నం చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుంది. రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కూడా కుట్ర చేస్తోంది. లౌకికత్వాన్ని నిరంతరం కాపాడిన కేసీఆర్‌తో కలిసి.. ఈ రాష్ట్రాన్ని కాపాడుకుంటాం. మాయావతి ఆశీస్సులతో ముందుకు వెళ్తాం. కాంగ్రెస్, బీజేపీ పార్టీల ముప్పు నుంచి తెలంగాణను కాపాడేందుకు బీఆర్ఎస్‌తో కలిసి పని చేయాలని నిర్ణయించాం. తప్పకుండా సీట్ల సర్దుబాటు చేసుకుని తర్వాత కార్యాచరణ ప్రకటిస్తాం. మాయావతితో కూడా తప్పకుండా మాట్లాడుతారు కేసీఆర్. తెలంగాణ ప్రజల జీవితాలను మారుస్తుంది ఈ స్నేహం. బహుజన వర్గాల జీవితాలు తప్పకుండా బాగుపడుతాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలలు అవుతోంది. ఈ ప్రభుత్వం పట్ల నిరుద్యోగులు సంతోషంగా లేరు. నిరుద్యోగులు రోడ్ల మీదకు వచ్చే పరిస్థితి ఉంది. ఐకమత్యంగా ఉంటాం. తెలంగాణ ప్రజలు ఆశీర్వదిస్తారని మాకు నమ్మకం ఉంది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# మిర్చి మార్కెట్లో మధ్య దళారీ దోపిడీని అరికట్టాలని మంత్రి తుమ్మల క్యాంప్ కార్యాలయం ముట్టడి

## –సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీల డిమాండ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం మిర్చి మార్కెట్లో మధ్య దళారీ దోపిడీని అరికట్టాలని మంత్రి తుమ్మల క్యాంప్ కార్యాలయాన్ని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ అఖిల భారత రైతుకు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముట్టడించారు.ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రైతుల పట్ల నిర్లక్ష్యం వహించిందని జిల్లాలో రైతులు తిరగబడితే బేడీలు వేసి జైలుకు పంపిన చరిత్ర గత ప్రభుత్వానికి ఉన్నదని అదే తరహాలో కొత్త ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వ్యతిరేక కార్యక్రమాల చేయవద్దని రైతులకు మద్దతు ధర కల్పించి స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని ఈ ప్రభుత్వాన్ని వారు కోరారు అదేవిధంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి వర్గ నాయకులు అవునూరి మధు మాట్లాడుతూ అఖిల భారత స్థాయిలో రైతాంగ ఉద్యమాలు ఒకపక్క జరుగుతా ఉన్నాయి ఎంఎస్పీ చట్టం తేవాలని రైతాంగానికి మద్దతు ధర కనీసం చింతాకు 30వెలు రూపాయలు నిర్ణయించాలని వారు అన్నారుఅఖిలభారత రైతుకులి సంఘం రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన ఉచిత వాగ్దానాలను అమలు చేయాలని రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీని తక్షణమే




చేసి బ్యాంకుల ద్వారా కొత్త రుణాలను అందించాలని వారు అన్నారు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాల్లో రైతులు పండించిన పంటను ఖమ్మం మార్కెట్లోకి తీసుకొచ్చి అమ్ముకుంటున్నారు మార్కెట్లో ఉన్న వ్యాపారులు రైతులను నిలువునా దోపిడీ చేస్తూ మార్కెట్ మాయాజాలంతో రైతులు విలవిల కొట్టుకుంటున్నారు ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బద్దారి వెంకటరామిరెడ్డి వై ప్రకాష్ ప్రజల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగ జిల్లా కార్యదర్శి వై జానకి జిల్లా నాయకులు ఐ వెంకన్న,జి రమేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమో ఖమ్మం నగర కార్యదర్శి పాముల మోహన్ రావు ఎస్ కే సుబహాన్ శ్రీకాంత్ షబ్బీర్ ప్రసాద్ శ్రీనివాస రెడ్డి పేరం వెంకటేశ్వర్లు ఎల్లయ్య పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ సర్వేందర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి జాతర నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు...

## అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్...




**జనగామ అక్షిత ప్రతినిధి:**

మహాశివరాత్రి జాతర నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం నాడు, పాలకుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవస్థాన ఈ.ఓ. లక్ష్మీ ప్రసన్న అధ్యక్షతన శివపార్వతుల కల్యాణం సందర్భంగా చేపట్టే జాతర ఏర్పాట్లను సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలన్నారు.వేసవికాలం కావడంతో త్రాగునీరు కొరత రాకుండా అప్రమత్తంగా ఉండాలని, భక్తులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఎక్సైజ్ అధికారులు అక్రమ మద్యం అమ్మకాలను అరికడుతూ, నియంత్రణకై చర్యలు తీసుకుంటూ నిరంతరం పర్యవేక్షించాలన్నారు.ఫైర్ అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షణలో ఉండాలన్నారు.పోలీస్ శాఖ బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలన్నారు.అనంతరం దేవస్థానం ఆవరణలో చేపడుతున్న ఏర్పాట్లను కార్యనిర్వహణ అధికారిని అడిగి తెలుసుకున్నారు. చెత్త చెదారం, ముళ్ళ కంపలను తొలగించాలని, ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చలువ పందిళ్లు విరివిగా వేయాలన్నారు. కొడవలూరు శ్రీ సిద్దేశ్వర స్వామి సిద్దుల గుట్టలోబ్రహ్మోత్సవాలు...... జనగామ జిల్లా బచ్చన్నపేట మండల ంలోని కొడవటూరు సిద్దుల గుట్ట శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్స



వాలు నేటి నుండి నాలుగు రోజులపాటు జరగనున్న క్రమంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆలయ సిబ్బందికి, అధికారులకు, పలు సూచనలు చేసినట్లు తెలిపారు... ఈ సమీక్ష సమావేశంలో స్టేషన్ ఘన్పూర్ ఆర్డీఓ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశం, ఎంపీడీఓ రాములు, ఎక్సైజ్ అధికారి సంతోష్ రెడ్డి, డాక్టర్ రవి రాథోడ్, ఫైర్ అధికారి శ్రీరాములు, పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల బారి నుండి చిన్నారులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉంది..

## చిన్నారుల హెల్మెట్ల పంపిణీ లో వి.జగదీశ్వర్ గౌడ్.



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

దేశంలో ప్రతి ఏటా ఆక్సిడెంట్ లో సుమారు 2లక్షల మంది చిన్నారులు మృతి చెందడం చాలా బాధాకరం.చిన్నారుల రక్షణకు ది ఇండియన్ హెడ్ ఇంజురీ ఫౌండేషన్, హీరో మోటో కార్పొరేషన్ సంయుక్తంగా,ఎస్.సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్మెట్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్దేశ భవిష్యత్తు మన చిన్నారుల చేతుల్లోనే ఉందని,ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు కూడా హెల్మెట్ ధరించాలని,ట్రాఫిక్ నిబంధనలు మనమే పిల్లలకు నేర్పాలని,మోటర్ బైక్,సైకిల్ నడిపేటపుడు పెద్దవాళ్లు కూడా హెల్మెట్ ధరించాలని తల్లిదండ్రులను కోరారు.మంగళ వారం రోజు గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 120మంది విద్యార్థులకు వారి రక్షణకు ఎస్ సేవ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని హెల్మెట్లను పంపిణీ చేశారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదంలో ఏటా 2లక్షల మంది చిన్నారులు తమ ప్రాణాలను కోల్పోతున్నారని,కొంత మేర ఇలాంటి ప్రమాదాలను అరికట్టేందుకు తమ వంతు బాధ్యతగా ఎస్ ఫౌండేషన్ వారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50వేల హెల్మెట్లను పంపిణీ చేసేందుకు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని నిర్వాహకులను అభినందించారు..ఈ కార్యక్రమంలో ఎస్ సేవ ఫౌండేషన్ నిర్వాహకులు బేగ్ ,మోసిన ,ప్రధాన ఉపాధ్యాయులు మహీందర్ రెడ్డి ,రవీందర్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# కాలువలు తవ్వకుండా అడ్డుకుంటున్న హరీష్ రావు అనుచరులు

## మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

**చిన్నకోడూరు మార్చి 5 అక్షిత న్యూస్:**

పదేళ్లలో పనులు చేయకుండా కాలయాపన చేసిన మాజీ మంత్రి హరీష్ రావు రైతులను మోసం చేశాడని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసం మహేందర్ అన్నారు. మంగళవారం చిన్నకోడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్లలో ప్రాజెక్టులు నిర్మించి కాలువలు ఎందుకు తవ్వలేదని హరీష్ రావును ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలలకి రైతులను రెచ్చగొట్టి రోడ్లపైకి తోలుతున్నాడని మండిపడ్డారు. హరీష్ రావు పదేళ్లలో చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల్లో ఎలా చేస్తుందని ప్రశ్నించారు. హరీష్ రావు తో పాటు మండల బి ఆర్ ఎస్ నాయకుల వైఫల్యాల వల్ల మండలంలో అనేక సమస్యలు సృష్టించారన్నారు. మాచాపూర్ ఎల్లాయపల్లె చౌడారం



లాంటి గ్రామాల్లో కాలువలు నిర్మించకుండా బి ఆర్ ఎస్ నాయకులు రైతుల మధ్యల సమస్యలు సృష్టించి పనులు నిలిపివేశారన్నారు. ఎక్కువగా కమిషన్లు వచ్చే ప్రదేశాల్లో పనులు చేపట్టి తక్కువ కమిషన్లు వచ్చే ప్రాంతాల్లో పనులు చేయలేదని దుయ్యబట్టారు. నీ నియోజకవర్గంలో రైతులు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తుంటే గతంలో నువ్వు చేసిన అభివృద్ధి పనులు ఎంత బాగున్నాయో రాష్ట్ర ప్రజానీకం గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాన్ని బధనం చేయకుండా ప్రజలకు, రైతులకు మేలు జరిగే విధంగా ప్రభుత్వ సహాయం తో నియోజకవర్గంలో పనులు చేపట్టాలని ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో మండల ఉప అధ్యక్షులు సంధబోయిన పర్షరం, సెక్రటరీ కోరిమి రాజు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉడుత జయంత్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి.. ఎమ్మెల్యే అరికేపుడి గాంధీ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీలో గల మండల ప్రాథమిక పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కొరకై “సమ్ టోటల్ సి.ఎస్.ఆర్ ప్రాజెక్ట్స్ వారి” ఆధ్వర్యంలో రూ. 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే అదనపు తరగతి గదులు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ , సంస్థ డైరెక్టర్ శ్రీమతి ఉష శ్రీ మియాపూర్ డివిజన్ నాయకులు, కాలనీ వాసులతో కలసి శంఖుస్థాపన చేసిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ శ్రీకాంత్ లు మాట్లాడుతూ సమ్ టోటల్ సి ఎస్. ఆర్ ప్రాజెక్ట్స్ వారు పేద విద్యార్థులకు, పేద ప్రజలకు సామజిక సేవ కార్యక్రమాలు చేయడం చాలఅభినందనీయమని సమాజము కోసం ఎదో చేయాలనే తపన వలన సమాజ హితం సమాజ సేవ చేయడం చాల గొప్ప విషయం అని, పాఠశాల ప్రాంగణంలో అదనపు తరగతుల గదుల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, వితరణ గా గదులు నిర్మించడం చాలా గొప్ప విషయం అని వీటిని చక్కగా సద్వినియోగ పర్చుకొని ఓదార్యం చాలా గొప్పది అని , ఆర్థిక స్థోమత లేని పేద విద్యార్థుల చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుడదనే ఉద్దేశ్యంతో సమ్ టోటల్ సి. ఎస్. ఆర్ ప్రాజెక్ట్స్ సంస్థ వారు ఎంతో ఓదార్యం తో పేద విద్యార్థులకు మేలు కలిగే విధంగా గదులు నిర్మిస్తున్నారు అని ,త్వరితగతిన పనులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని , మంచిగా చదివి తల్లిదండ్రులకు ,సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని, అదేవిధంగా సమ్ టోటల్ సి ఎస్ ఆర్. ప్రాజెక్ట్స్ వారు ఎంతో సహృదయం తో, సామాజిక దృక్పథంతో సి.ఎస్.ఆర్ ఫండ్ కింద పేద విద్యార్థులకు అదనపు తరగతి గదులు మరియు చక్కటి మౌలిక వసతులు వితరణ ఇవ్వడం చాలా గొప్ప విషయం అని ,వారి ఉదరత కు చాలా అభినందనియం అని,అలాగే ప్రతి ఒక్కరు సమాజం కొరకు చేయూతనందించాలని, ఎదో ఒక రూపంలో సహాయం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి లో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ ,కార్పొరేటర్ శ్రీకాంత్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎచ్. ఎం రాంమోహన్ రావు, ఉపాధ్యాయులు అర్చన, విజయ, వనజ, విద్యార్థులు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు సత్వరమే చర్యలు తీసుకున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని టి.ఎం.ఆర్ స్కూల్ , జూనియర్ కాలేజ్ బాలానగర్ బాయ్స్ -1 లో దోమల బెడద ఎక్కువగా ఉందని సమస్యను స్థానిక కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాస రావు దృష్టికి తీసుకొని రాగా కార్పొరేటర్ తక్షణమే స్పందించి జిహెచ్ఎంసి ఎంటమాలజి సిబ్బందితో యాంటీ లార్వా దోమల మందును పిచికారీ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ టి.ఎం.ఆర్ స్కూల్ , జూనియర్ కాలేజ్ బాలానగర్ బాయ్స్ -1 లో దోమల బెడద ఎక్కువగా ఉందని నా దృష్టికి తీసుకొని రాగా జిహెచ్ఎంసి ఎంటమాలజి సిబ్బందితో యాంటీ లార్వా దోమల మందును పిచికారీ చేయించడం జరిగిందన్నారు. దోమల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి పిలుపునిచ్చారు. దోమ లార్వాను తోక పురుగులు అనుకోని వదిలివేయడం వల్ల దోమలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఖాళీ ప్రదేశాల్లో నీటి నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగీ, ఫైలేరియా పలు రకాల వ్యాధులు వస్తాయన్నారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని స్కూల్ మరియు కళాశాల యాజమాన్యానికి సూచించారు. పలు చోట్ల నిలువ ఉన్న నీటిని తొలగించారు. అదేవిధంగా అధికారులు కూడా దోమల నివారణలో సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలన్నారు. దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, ఫాగింగ్ చేయించాలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అధికారులకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఎంటమాలజి సూపర్వైజర్ నర్సింహులు , శానిటేషన్ సూపర్వైజర్లు భరత్ రాకేష్, శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపాల్ శైలజ మరియు ఎంటమాలజి, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# 2024-25 సంవత్సర ఋణ వార్షిక బడ్జెట్ రూ. 3632.11....!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం నాడు, జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి డీసీసీ, డీఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో క్రాప్ రుణాల కింద 991.47, టర్మ్ రుణాల కింద 458.57, ఎంఎస్ఎంఈ కింద 146.03, మొత్తం వార్షిక ప్రణాళిక 3102.85 కోట్లు కాగా 2259.51 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ మేరకు మిగతా రుణ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ ప్లాన్ లో పెండింగ్ యూనిట్లు, పి ఎం ఈ జి పి పెండింగ్ యూనిట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, టర్మ్ రుణాలు, ఎంఎస్ఎంఈ, స్వయం సహాయక సంఘాలు, విద్యా, హౌసింగ్, ముద్ర, మెప్మా రుణాలన్నింటిలో లక్ష్య సాధన మార్చి లోగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా పీఎం విశ్వకర్మ పథకం ద్వారా 18 రకాల చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వృత్తి నైపుణ్యం లో శిక్షణ ఇచ్చి వారికి రూ.15000 టూల్ కిట్ ను కూడా అందిస్తోందన్నారు. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఆధార్, రేషన్ కార్డు ద్వారా కామన్ సర్వీస్ సెంటర్ లలో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం శ్రీధర్, డీఆర్డీవో మొగులప్ప, డీఏఓ వినోద్ కుమార్, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.






# ఫోన్‌లు పక్కన పెట్టండి.. పరీక్షలపై ఫోకస్ పెట్టండి....

**-విద్యార్థి జీవితంలో పదో తరగతి చాలా కీలకం....**

**-ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగాలి....**

**-ప్రభుత్వ పాఠశాలలో ఎగ్జామ్స్ కిట్ల అందజేత....**

**బి-విద్యార్థులకు చరవాణిలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ససూచన.....!!!**

**జనగామ/మద్దూర్/ దూళ్మిట్ట/ అక్షిత ప్రతినిధి:**

పదో తరగతి విద్యార్థి జీవితంలో కీలకం..పరీక్షల సమయంలో ఫోన్ లు పక్కన పెట్టండి..పరీక్షల పై ఫోకస్ పెట్టాలని 10వ తరగతి విద్యార్థులకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచించారు..మంగళవారం నియోజకవర్గంలోని మద్దూర్ ,దూల్మెట మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణి కార్యక్రమం చేపట్టారు..ఈ సందర్బంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందచేశారు..ఈ సందర్బంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చరవాణి ద్వారా విద్యార్థులకు పలు సూచనలు తెలియచేసారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు బాగా ఆకర్షితులవుతారని,ఈ నెల రోజులు వారు పరీక్షల సమయంలో టీవీ లు, సినిమాలు, ఫంక్షన్ లు, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలి..ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుల సూచనలు తప్పకుండా తీసుకోవాలి..విద్యార్థులు మానసిక వత్తిడికి గురికాకూడదు..పదో తరగతి మార్కుల ద్వారానే ఇంటర్మీడియట్ లో మంచి అవకాశాలు ఉంటాయి.ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా పదవ తరగతి పరీక్షలో మంచి మార్కులు సాధించి మీ బంగారు భవిష్యత్ కి దిశా నిర్దేశం చేసుకోవాలి..ప్రతి



విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగాలి..చివరగా తల్లి దండ్రులు తమ పిల్లల చదువు ఇతర అంశాల పై దృష్టి సారించాలి. త్వరలో జరగబోయే పరీక్షలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు




10/10 జీపీఏ సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలి.భవిష్యత్ లో మీకు ఎలాంటి అవసరాలు ఉన్నా నాకు తెలియచేయండి..నా వంతుగా తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తాను.




# ఘనంగా సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ జన్మదిన వేడుక

**రెవ. డా. జలగం జేమ్స్**

**సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు**

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

మంగళవారం శాంతినగర్, సూర్యాపేట బేతెస్థ ప్రార్ధన మందిర ప్రాంగణంలో దైవజనులు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ 43 వ జన్మదిన వేడుకను సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పూల మాల తో బిషప్ దుర్గం ప్రభాకర్ కరుణ శ్రీ దంపతులను సత్కరించారు. అనంతరం పూల బొకే,శాలువాలతో సత్కారించి ప్రత్యేక ప్రార్ధన చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా చివ్వేంల మండలం అధ్యక్షులు రెవ. గుగులోత్ బాలాజీ నాయక్




మాట్లాడుతూ 12 సంవత్సరాలనుండి సూర్యాపేట పట్టణ క్రైస్తవ సంక్షేమ అభివృద్ధి కీ,చర్చ్ ల రిపేర్ల కు, సమాధుల తోటకు, క్రైస్తవ భవన్ శంకుస్థాపనకు నిరంతర శ్రామికుడిగా క్రైస్తవుల పక్షంన పోరాడి సాధించిన పోరాటాయోధుడు,ఆపదలో నేనున్నాను అనీ దైర్యం నింపే క్రైస్తవ నాయకులు,నిత్య కృషివరుడు,అలుపెరగని నిత్య శ్రామికుడిలా అనుక్షణం ప్రజాక్షేమమే తన లక్ష్యం అంటూ ఎల్లప్పుడు భక్తి మార్గంలో పయనిస్తూ అనుక్షణం ప్రజల మేలు కోరే మంచి విశాలమైన హృదయం తో అందరినీ ఆప్యాయంగా పలకరించే మా దైవ సేవకులనీ అన్నారు.సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ 43 వ జన్మదిన వేడుకను సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పూల మాల,పూల బొకే,శాలువాలతో సత్కారించినారు.ఈ కార్యక్రమం లో సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు పాస్టర్ రెవ. ఇంజమూరి గాబ్రియేల్, వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొజ్జ ప్రశాంత్,నియోజకవర్గం ట్రెజరర్ డికెన్ ఫాదర్ శ్యాగ యాకోబు,యల్క ప్రభాకర్,ఎర్పుల క్రీస్తోఫర్, రెవ. డా. పంది మార్కు, రెవ బి. సుధాకర్, పాల్వాయి అజయ్, కొమ్ము హొసన్నా, బ్రదర్ సంజీవ్, బ్రదర్ సి. హెచ్. బాబు రావు, అబ్రాహాము, నాతనియెల్, మోషే,ప్రేయర్ కమిటీ చైర్మన్ పాస్టర్ అపోలో, బానోత్ సామ్యూల్,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని....! మర్యాదపూర్వకంగా కలిసిన జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి....!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం రోజు తెలంగాణ ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారితో పాటు ఓయూ వీసీ రవీంద్ర యాదవ్..., రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మీనారాయణలను...మర్యాదపూర్వకంగా కలిసిన జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి...



# రైతు పండించిన పంటకు మద్దతు ధర చట్ట బద్ధత కల్పించాలి.. జస్టిస్ చంద్ర కుమార్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ రైతు సంఘం, ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో " వ్యవసాయ ఉత్పతులకు ఇచ్చే మద్దతు ధరకు చట్టభద్దత కల్పించాలి " అనే అంశం పై తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. మద్దతు ధరకు చట్టభద్దత కల్పించటం తో పాటు తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ గత 15 రోజులుగా ఢిల్లీ లో రైతాంగం చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఈ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం కు ముఖ్య అతిధి గా వచ్చిన ,జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం పై ఒత్తిడి తేకుండ మద్దతు ధర కు చట్టభద్దత సాధ్యం కాదని, రైతు సంఘాలు సంఘటితం కావాలని, గ్రామ, గ్రామాన రైతులకు అవగాహన కల్పించే ' రైతు జాత ' వరంగల్ జిల్లా నుండి ప్రారంభించాలన్నారు. ఈ సమావేశం లొ రైతులనుండి నేరుగా వారి అభిప్రాయాలు తెలుసుకోవటం జరిగింది. రౌండ్ టేబుల్ సమావేశం అజెండా కు అనుగుణంగా ప్రధాన వక్తలు ప్రొ.కూరపాటి వెంకటనారాయణ, ప్రొ. వినాయక రెడ్డి, ప్రొ. మరింగంటి యాదగిరా చార్యులు, నైనాల గోవర్ధన్




ప్రశాంగించారు. ఈ సమావేశం లో సోమా రామ్మూర్తి, ఓదెల రాజయ్య, ఊరటి హంసాల్ రెడ్డి, సిరుల రవీందర్, బుచ్చిరెడ్డి, జెండా అంబయ్య, ఎం. పీరయ్య, మోహన్ రావు పసునూరి రాజు, చుంచు రాజేందర్, సుదమల్ల భాస్కర్, వరికల కిషన్ రావు, కేడల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంకొండ సుధాకర్ మృతి సీపీఎంకు తీరని లోటు....!

## సుధాకర్ భౌతిక కాయం వద్ద నివాళులర్పించన సీపీఎం నాయకులు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో గత 50 సంవత్సరాలు గా ఎర్రజెండా చేత పట్టి తుదిశ్వాస వరకు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉండి మృతి చెందిన బెల్లంకొండ సుధాకర్... మరణం సీపీఎం పార్టీ కి తీరని లోటని....సీపీఎం జనగామ జిల్లా మోకు కనకారెడ్డి, సీపీఎం సిద్ధిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి లు అన్నారు... మంగళ వారం రోజున అకస్మాత్తుగా మరణించిన బెల్లంకొండ సుధాకర్ భౌతిక కాయనికి పార్టీ పథకాన్ని ఎర్రజెండాను సీపీఎం సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి కప్పి నివాళులర్పించారు... ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభకు మండల ఇంచార్జి సుంచు విజేందర్ అధ్యక్షత వహించగా మోకు కనకారెడ్డి, మల్లారెడ్డి లు మాట్లాడుతూ...బెల్లంకొండ సుధాకర్ కుటుంబం నాడు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకరు విముక్తి కోసం



సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపిన దానిలో సుధాకర్ తండ్రి రామచంద్రయ్య..బాటలో కొడుకు సుధాకర్..నడిచాడని సమసమాజ స్థాపన కోసం ఎర్రజెండా చూపిన బాటలో వారి కుటుంబం నడవడం వారి స్ఫూర్తితో మండల ప్రజలు ఉద్యమించాలని వారు తెలిపారు. బెల్లంకొండ సుధాకర్ రైతాంగ ఉద్యమంలో తమ్మడుపల్లి గ్రామంలో పార్టీని నిలబెట్టడంలో గ్రామ శాఖ కార్యదర్శిగా రైతు సంఘం మండల నాయకునిగా తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న సుధాకర్ కొడుకును కూడా చిన్నప్పటినుండి ఉద్యమ వైపు నడిపించి ప్రస్తుతం సిపిఎం మండల కార్యదర్శిగా పనిచేస్తున్నాడన్నారు... పూటకో పార్టీ మారుతున్న తరుణంలో పుట్టిన నాటి నుండి ఎర్రజెండాను చేతబట్టి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉంది ఎన్ని నిర్బంధాలు వచ్చినా వాటిని ఎదుర్కొని తుది శ్వాస వరకు ఎర్ర జెండా బాటలో నడిచిన గొప్ప వ్యక్తి కామ్రేడ్ బెల్లంకొండ సుధాకర్ అన్నారు. ఈ సంతాప సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, రాపర్తి రాజు, సిద్దిపేట జిల్లా నాయకులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, కొంగరి వెంకట్ మావో, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, బొట్ల శేఖర్, మండల కమిటీ సభ్యులు ఎల్లయ్య, రామగాళ్ల అశోక్, అన్యబోయిన శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, రాజు, బోట్ల శ్రావణ్, మనీ దేవదానం మీట్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ ను కలిసిన సీపీఐ నాయకులు

**చేర్యాల,మార్చి 05 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన తన్నీరు రమేష్ ను మంగళవారం సీపీఐ చేర్యాల మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ ను కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సీపీఐ డివిజన్ కమిటీ సభ్యుడు జంగిలి యాదగిరి, సీపీఐ మండల సహాయ కార్యదర్శి బండారి సిద్దయ్య, సీపీఐ మాజీ పట్టణ కార్యదర్శి బండ్ల వెంకటయ్య, ఎగుర్ల ఎల్లయ్య, శెట్టే అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నాగారం గ్రామంలో మంగళవారం రోజు ప్రాథమికోన్నత పాఠశాల , బండనాగారం లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు... అనంతరం బండనగరం పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు బంగారపు లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నేటి బాలలే...!రేపటి భావి భారత పౌరులు...!!అని నేడు తోటి విద్యార్థులతో ఉపాధ్యాయులు అయిన వేళ...విద్యార్థులు తల్లిదండ్రులు మా పిల్లలు ఉపాధ్యాయులైనందున మాకు ఎంతో గర్వంగా ఉందని మా పిల్లలు మంచి చదువులు చదివి గొప్ప నాయకులు ప్రభుత్వ, ఉద్యోగులు, కావాలని కోరుకున్నారు...ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా సంతోషంగా పాల్గొన్నారు... మొదటి బహుమతి నల్ల వర్షిత, రెండవ బహుమతి ఇప్ప ఆకాంక్ష ,మూడవ బహుమతి పిడుగు ఉదయ్ అండ్ దేవిక, బహుమతులు పొంది స్వయం పాలన దినోత్సవం పాఠశాలలో ఎంతో ఘనంగా జరుపుకున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన్యోధ్యాయులు బందారపు లక్ష్మయ్య, పంచాయతీ సెక్రెటరీ భరత్ కుమార్, ఉపాధ్యాయులు సిద్ధయ్య, మదూరి వెంకటేశ్, రాజేందర్,అంగన్వాడీ టీచర్ రజిత, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల్లో వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహణ.

## అర్హులైన వృద్ధులు సద్వినియోగం చేసుకునే అవకాశం.

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

జిల్లాలోని లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో సీనియర్ సిటీజేన్స్ కి



పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు కల్పించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం గతంలో 80 సంవత్సరాల వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పించిందని ఇప్పుడు ఎన్నికల నిబంధన 27 –ఏ క్లాజ్ (ఇ) ని సవరించి ఫామ్ 12 డి ద్వారా 85 సంవత్సరాల పై బడిన వారికి అవకాశం కల్పించిందని అర్హులైన వృద్ధులు హోమ్ ఓటింగ్ వినియోగించుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు.

# మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేములవాడకు 1000 ప్రత్యేక బస్సులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలుగు రాష్ట్రాల్లో మహా శివరాత్రి ఘనంగా నిర్వహిస్తారు. ఆ పర్వదినాన శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతాయి.ఉదయం నుంచి భక్తులు ఆలయాలకు బారులు తీరుతారు. తెలంగాణలోని శైవక్షేత్రాల్లో వేములవాడ రాజన్న ఆలయం ఒకటి. మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి భక్తులు ఈ ఆలయానికి పోటెత్తుతారు.ఈ నేపథ్యంలో ఈనెల 8న మహా శివరాత్రి ఉండగా.. భక్తులకు టీఎస్ ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. వేములవాడ రాజన్న ఆలయంలో జరిగే మహా శివరాత్రి జాతరకు వెయ్యి ప్రత్యేక బస్సులను ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్టీసీ కరీంనగర్ ఈడీ వినోద్ కుమార్ వెల్లడించారు.జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మార్చి 7న, 265, 8న 400, 9న 329 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ స్పెషల్ బస్సులు వరంగల్, హన్మకొండ, కరీంనగర్, నిజామాబాద్, సిరిసిల్ల, నర్సంపేట, కోరుట్ల, మెట్ పల్లి,ఆర్మూర్, కామా రెడ్డి, నిర్మల్, వేములవాడ డిపోల నుంచి నడుస్తాయని చెప్పారు.ఈ మూడు రోజులు వేములవాడ బస్టాండ్ నుంచి ఆలయం వరకు దేవాలయం సౌజ న్యంతో ఉచితంగా 14 మినీ బస్సులను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భక్తులు ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు.

# ఆదరణ కరువైన కోదండరామ భజన బృందం.

## గత 30 సంవత్సరాల గా గుర్తింపు లేని భజన బృందం.

## ప్రధాన ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో సైతం వీరి భజన కార్యక్రమాలు.

## ప్రభుత్వం వారిని గుర్తించి ప్రోత్సహించాలని డిమాండ్.

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గరిడేపల్లి మండలం కొండాయిగూడెం, పరెడ్డి గూడెం గ్రామాలకి చెందిన కోదండ రామ భజన బృందం వారి ఆధ్వర్యంలో గ్రామంలోని



స్థానిక రామాలయంలో అనేక భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ భజన బృందం ఇదే గ్రామానికి చెందిన భూస్పల్లి లక్ష్మమ్మ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలలోని అన్ని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో వీరి కలను ప్రదర్శించడం జరుగుతుంది. పాశ్చాత్య సంస్కృతి సాంప్రదాయాలు ఉన్న ఈ రోజులలో ప్రాచీన కళలు అయిన భజన కార్యక్రమాలు తమదైన శైలిలో ప్రదర్శించడం లో ఈ కళాకారులు దిట్టగా మిగిలారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో వీరు ప్రదర్శించే భజన కార్యక్రమాలు అమోఘమని ఆయా దేవాలయ కమిటీలు పలుమార్లు సన్మానించడం జరిగింది. అయినా ఈ భజన బృందానికి ప్రభుత్వ గుర్తింపు అనేది లేకుండా పోయింది. అంతరించిపోతున్న కళకు జీవం పోస్తున్న ఈ కళాబృందాన్ని ఇకనైనా ప్రభుత్వం స్పందించి గుర్తింపు తీసుకురావాలని పలువురు ఆధ్యాత్మికవేత్తలు వేడుకుంటున్నారు. ఇన్ని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో భజన కార్యక్రమాలు చేసిన భక్త బృందం తమ ఊరివారు కావడం తమకు ఆనందంగా ఉందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వం గుర్తించి ఈ కళాకారులకు సహాయ సహకారాలు అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రేటర్ వరంగల్ టీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ లో చేరిక



**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాష్ట్రంలో ఇటీవల మారిన రాజకీయ పరిస్థితులు రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం గతం లో టీఆర్ఎస్ ప్రభుత్వం లో జరిగిన వరంగల్ బల్దియా ఎన్నికల్లో కార్పొరేటర్లు,మేయర్, తెరాసా పార్టీ కావడం మారిన పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రం లో ఉన్న పార్టీ స్థానిక సంస్థలకు కార్పొరేటర్లు,కౌన్సిలర్ లకు నిధులు కేటాయించాలని కోరినా ఫలితం ఉండదేమో,బిల్లులు రావేమో,ఎమ్మెల్యేలు,మంత్రులు,చోటా మోటా లీడర్లు ఎదురు మాట్లాడి స్థాయి తగ్గిస్తారేమో అని మూకుమ్మడిగా కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలుస్తుంది.ఇటీవల కొన్ని డివిజన్ లలో చిన్న స్థాయి లీడర్లు సైతం కార్పొరేటర్ల కు ఎదురు తిరిగి ప్రజల ముందే అబాసు పాలు అయ్యేలా వ్యవహరించారు,ఆరు గ్యారంటీ పథకాల స్వీకరణ సమయం లో ప్రభుత్వ ప్రతినిధుల వలె వ్యవహరించడం వల్ల కార్పొరేటర్ల పరిస్థితి ప్రశ్నార్థకం అయింది.అలాగే మేయర్ పైన కూడా అవిశ్వాసం పెడతాం అనే ప్రచారం సోషల్ మీడియా లో హల్ చల్ చేసింది,అందుకే మేయర్ సైతం రాష్ట్ర రెవెన్యూ మంత్రి సహకారం తో ముఖ్యమంత్రి నీ కలుసుకున్నారు. ఇంత జరిగిన కార్పొరేటర్లు టీఆర్ఎస్ పార్టీ బరోసా ఇయ్యలేని పరిస్థితి లో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న కార్పొరేటర్లు.

# విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యా మందిర్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. 32 మంది విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, నాయకులుగా, ఉన్నతాధికారులుగా తమ పాత్రలను పోషించారు. ప్రత్యేక అలంకరణలో విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తి చేపట్టి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పాఠశాల బాధ్యతలు నిర్వర్తించారు. నాయకులు, ఉన్నతాధికారులుగా పాత్రలకు తగినట్లుగా అనుకరించిన విధానం ముచ్చట గొలిపింది. ప్రిన్సిపాల్ గా రొండి చైతన్యశ్రీ, జిల్లా కలెక్టర్ గా బొమ్మగోని ప్రత్యూష, విద్యాశాఖ మంత్రిగా మామిడి క్రితిక్ష, జెడ్పి చైర్పర్సన్ గా బాగం మహాలక్ష్మి, జిల్లా విద్యాధికారిగా ఆవుల వంశీ, జిల్లా ఉపవిద్యాధికారిగా రొండి సబిత, మండల విద్యాధికారిగా రూపని ప్రసన్నలతో పాటు ఉపాధ్యాయులుగా ఆనంది, విన్ని, ఇందు, వర్షిత, విద్యశ్రీ, అలేఖ్య, శివమణి, మణికుమార్, శివసాయి, మల్లికార్జున్, విశ్వసాయి, జ్యోతి, శ్రీనాద్, సుప్రీత్, మత్స్యగిరి, శైబాజ్, రిశాకుమారి, రిషిక, నర్సింహా స్వామి, ప్రణీత్, శశికుమార్ లు వ్యవహరించారు. విద్యార్థులు తమలోని నాయకత్వ లక్షణాలు ప్రదర్శించడానికి చక్కని వేదికగా ఈకార్యక్రమాన్ని ఉపయోగించుకున్నారు. ఈకార్యక్రమాన్ని ఉపాధ్యాయ బృందం పర్యవేక్షించారు.

# అంగన్ వాడి కేంద్రం పౌష్టికహారం పెట్టాలి

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

అంగన్వాడీ కేంద్రం లో పెట్టాల్సింది సీసీ కెమెరా కాదు పౌష్టిక ఆహారం అని సీఐటీయూ జిల్లా నాయకులు యస్ కె యాకుబ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని యం స్ భవన్ లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్త ల సమావేశం లో అయన పాల్గొని మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించాలి అని కాంట్రాక్టర్ లకు ఇవ్వకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకొని జిల్లా స్థాయి అధికారులను నియమించి వారి పర్యవేక్షణ లో వారి బాగోగులు చూసుకోవాలి అని అన్నారు అలాగే అంగన్వాడీ లని ఇతర పనులకు వాడుకోకుండా వారిని కేవలం వారి పనులకే పరిమితం చెయ్యాలి అని కోరారు. అలాగే సొంత భవనాలు లేక అద్దె భవనాలలో కాలం వెళ్ళబుచుతున్నారని దాని ద్వారా అనుకోని ప్రమాదాలు సంబ వించ వచ్చు అని ప్రభుత్వం తక్షణమే వాటిని మంజూరు చెయ్యాలని అలానే పెండింగ్ బిల్లులు చెల్లించి సెక్టర్ మీటింగ్ ల సమయం లో ప్రయాణ చార్జీలు చెల్లించే విదంగా చర్యలు తీసుకోవాలి అని ప్రభుత్వ నిర్ణయాలు తీసుకోవటం తో పాటు కార్మిక సంఘాల నిర్ణయాలు తీసుకోవటం వలన సంస్థ త్వరిత గతినా ముందుకు వెళ్తుంది అని పేర్కొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ నాయకులు పుట్టినరోజు వేడుకలు

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు ఎమ్మెల్యే వీరేశం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మార్చి 5 మండల కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగుల రాజిరెడ్డి, దుబ్బాక గోపాల్ రెడ్డి, కునురు కృష్ణ గౌడ్, విరమళ్ళ శ్యాంసుందర్ గౌడ్, వి.శ్రీనివాస్, వినయ్,ప్రవీణ్, నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షిత క్యాలెండర్ ఆవిష్కరణ

**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**

మరిపెడ మండల కేంద్రంలోని మంగళవారము స్థానిక అతిథి గృహంలో అక్షిత క్యాలెండర్ ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు రామచంద్ర నాయక్, మురళి నాయక్, మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ఆవిష్కరించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో అక్షిత దినపత్రిక విజయవంతంగా ప్రజల గొంతుకును వినిపిస్తుందని ఎమ్మెల్యే అన్నారు.అక్షిత దినపత్రిక ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రజల ఆధార అభిమానులు పొందుతుందన్నారు. అనతి కాలంలోనే మరింత ప్రజలకు చేరువయ్యేలా అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ప్రజల పక్షాన పని చేస్తున్న అక్షిత దినపత్రిక యాజమాన్యానికి, పాత్రికేయ మిత్రులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# లెక్చరర్ గా ఉద్యోగం సంపాదించిన పానుగోడు గ్రామ నివాసి.

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గరిడేపల్లి మండలంలోని పానుగోడు గ్రామానికి చెంది పేరుకు రెడ్డి అయినప్పటికీ చిన్నప్పటి నుంచి ఎన్నో రకాల కష్టాలు పడి తనకు ఉన్న కొద్దిపాటి పొలం పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న జోగు వీరారెడ్డి దంపతులు తన జీవిత భాగస్వామి అయినటువంటి సుజాత రెడ్డి తాను వివాహం జరిగే సమయానికి ఉన్నతమైన చదువులు పూర్తి చేసి వివాహం అయిన తర్వాత కూడా పానుగోడు గ్రామంలో తన భర్త జోగు వీరారెడ్డి సహాయసహకారంతో పానుగోడు గ్రామానికి చెందిన తాను తన భర్త జోగు వీరారెడ్డి సహాయసహకారంతో ఇటు ఇంటి పనులు, పొలం పనులు చేస్తూ కొంత సమయం ఉద్యోగం సాధించాలని తాను పెట్టుకున్న ఉద్యోగం పై శ్రద్ధ చూపిస్తూ మొన్న 2023లో జరిగిన తెలంగాణ గురుకులాల్లో జూనియర్ లెక్చరర్ (జెఎల్) గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎంట్రెన్స్ పరీక్షలు వ్రాసి ఇట్టి జెఎల్ పరిక్షలో మ్యాథ్స్ లెక్చరర్ గా జాబ్ సంపాదించడం జరిగింది. ఒక మారుమూల గ్రామానికి చెందిన జోగు సుజాత రెడ్డి జెఎల్ పరిక్షలో ఉత్తీర్ణత సాధించి మ్యాథ్స్ లెక్చరర్ గా అవకాశం రావడంతో పానుగోడు గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ జోగు సరోజినీ పిచ్చి రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పానుగోడు గ్రామానికి చెందిన వివిధ రకాల పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, బంధుమిత్రులు, తన స్నేహితులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకా ఎన్నెన్నో ఉన్నత స్థానంలో ఉద్యోగ ప్రమోషన్లు పొంది నిండా నూరేళ్ళు చల్లగా ఉండాలని వారు దీవించడం జరిగింది. ఈ విధంగా తనను దీవించి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా జోగు సుజాత రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



# ఆ పార్టీతో కేసీఆర్ పొత్తు ఫిక్స్

## లోక్ సభ ఎన్నికల్లో టిఆర్ఎస్ బీఎస్పీ పొత్తు..!

### - కెసిఆర్ తో ఆర్. ప్రవీణ్ కుమార్ భేటీ

### - ఉసురుమంటున్న బీఎస్పీ కార్యకర్తలు..?

**నల్లగొండ అక్షిత బ్యూరో**

కెసిఆర్ తో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భేటీ కావడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. లోక్ సభ ఎన్నికల్లో టిఆర్ఎస్, బీఎస్పి పొత్తు పెట్టుకుంటాయని తెలుస్తోంది.ప్రవీణ్ కుమార్ నాగర్ కర్నూల్ నుంచి పోటీ చేయనుండగా టిఆర్ఎస్ మద్దతు ఇస్తుందని సమాచారం. ఇవాళ మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు పార్లమెంట్ స్థానాల అభ్యర్థులపై కేసిఆర్ నేతలతో చర్చించారు.ఈ నేపథ్యంలోనే ప్రవీణ్ కుమార్ కు మద్దతు ఇచ్చేందుకు ఆయన అంగీకరించినట్లు వార్తలొస్తున్నాయి.

**బీఎస్పి నాయకుల అగ్గిలం మీద గుగ్గిలం..?**

గతంలో బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ పై చంద్రనిప్పులు చెరిగిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భావాజాలం వేరని అలాంటి వ్యక్తి తెలంగాణ దొరగా అభివర్ణించిన కేసీఆర్ ను కలుసుకోవడంపై బిఎస్పీ కార్యకర్తలు లోలోపల మదన పడుతున్నారు.కొంతమంది నాయకులు పొద్దున్నే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఏ పార్టీతో కలవకలేదని కెసిఆర్ తో ఎలాంటి మిలాఖాత్ ఉండదని మీడియా ప్రకటనల విడుదల చేశారు. వీటన్నింటికీ సమాధానం చెప్పే విధంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కెసిఆర్ ను కలవడంతో ఇప్పుడు బీఎస్పీ నాయకులు అగ్గిలం మీద గుగ్గిలం అవుతున్నారు అని సమాచారం.కొంత మంది నాయకులు అయితే కేసీఆర్ ను కలవడం పరువు పోయిందని భావిస్తున్నారు. మీడియాలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై తప్పుడు వార్తలు రాస్తే క్రిమినల్ కేసులు పెట్టి జైల్లోకి పంపుతామని చెప్పిన నాయకులు ఇప్పుడు మీడియాకు ఏం సమాధానం చెబుతారో వేచి చూడాలి..?

# గ్రంథాలయానికి శంఖుస్థాపన చేసిన మంత్రి పొంగులేటీ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

అర్హులైన పేదలందరి గుమ్మాలకు ప్రభుత్వ పథకాల లబ్ది చేరుస్తామని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్ సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో రూ. 53.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి శంఖుస్థాపన లు, తిరుమలపురం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల అభీష్టం మేరకు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల్లో 2 గ్యారంటీలు అమలు చేశామన్నారు. రాష్ట్రంలోని మహిళలందరికి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించినట్లు, ఇప్పటికి 18 కోట్ల ఆడబిడ్డలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. పేదవారికి మెరుగైన వైద్యం కొరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షలు ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. మూడు రోజుల క్రితం మరో రెండు హామీలు అమలుకు స్వీకారం చుట్టామన్నారు. పేదవారికి రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరంట్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తుల స్వీకరణ చేపట్టినప్పుడు లేనివారు రికార్డులు తప్పుగా ఇచ్చిన వారు ఎలాంటి ఆందోళన చెందవద్దని వారి వారి పరిధిలోని ఎంపిడివో మునిసిపల్ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించాలని అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు వర్తింపజేస్తామన్నారు. మార్చి 11న భద్రాచలం లో రాములవారి సన్నిధిలో మరో గ్యారెంటీని ముఖ్యమంత్రి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. మొదటి విడతగా ఇండ్ల స్థలాలున్న వారికి ఇండ్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు చొప్పున నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. స్థానిక సమస్యలను వీలయినంత త్వరలో పరిష్కరించనున్నట్లు మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంల జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్ జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్ పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్ మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత వాణిశ్రీ విద్యాశాఖ ఇఇ నాగశేషు గ్రంథాలయ కార్యదర్శి మంజువాణి గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు వెల్పుల అర్జున్ భాస్కర్ బాబు ఎంపిపి రమ్య ఎంపిటీసీలు బొడ్డు బోందయ్య శీలం వెంకటలక్ష్మీ దోసపాటీ కల్పనా మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య శాఖమూరి రమేష్ వెన్నపూసల శీతరాములు కొడాలి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# రెడీ టు సర్వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా శిబిరం

**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**

రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని చైతన్యపురి పోలీస్ స్టేషన్ నందు డి సి పి ప్రవీణ్ కుమార్ ఐ పీ ఏస్ పర్యవేక్షణలో రెడీ టు సర్వ్ ఫౌండేషన్ యువత కమిటీ అధ్యక్షులు శివ నేత ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంను ఉద్దేశించి చైతన్యపురి సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతు ముందస్తు జాగ్రత్తగా ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల తగు జాగ్రత్తలు తీసుకువచ్చని అదేవిధంగా కార్యక్రమాన్ని నిర్వహించిన రెడీ టు సర్వ్ ఫౌండేషన్ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఫౌండర్ శంకర్ , చైతన్యపురి పోలీస్ స్టేషన్ ఎస్సైలు గోవర్ధన్ పాండు , ప్రసాద్ రవిగారు, ఏఎస్ఐలు , కానిస్టేబుల్ లు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొని రక్త పరీక్షలు చేసుకోవడం జరిగింది.



